
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 08, ఆగస్టు 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## పదవుల పండగ ఎప్పుడు?

- అందరి ఆశలూ నామినేటెడ్‌పైనే
- జనసేన-బీజేపీ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలున్న చోటనే ఆశలు
- టీటీడీ నుంచి డిప్యూటీ స్పీకర్, విప్‌ల వరకూ పెండింగే
- ఢిల్లీలో ఏపీ అధికార ప్రతినిధి, ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్షుడి వరకూ పెండింగ్
- బుచ్చయ్య చౌదరికి ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్ష పదవి?
- సలహాదారులుంటారా? లేదా?
- సీఎం సీపీఆర్‌ఓ కూడా లేని వైచిత్రి
- నామినేటెడ్ చైర్మన్లు, డైరక్టర్ల పదవుల కోసం తమ్ముళ్ల ఎదురుచూపు
- టీటీడీ చైర్మన్ రేసులో టీవీ5 అధినేత బీఆర్ నాయుడు, రఘురామరాజు, బీద రవిచంద్రయాదవ్?
- ఢిల్లీలో ఏపీ ప్రతినిధి రే సులో కనకమేడల, గల్లా జయదేవ్?
- డిప్యూటీ స్పీకర్‌గా కాల్వ? చీఫ్ విప్‌గా కూన పేరు పరిశీలన?
- టికెట్లు దక్కని త్యాగధనులకు తొలి అవకాశం?
- కీలక నేతలకు అవకాశాలు దక్కేనా?
- తెరవెనుక పనిచేసిన వారికీ గుర్తింపు దక్కుతుందా?
- పార్టీపై దృష్టి సారించాలంటున్న తమ్ముళ్లు
- గత పొరపాట్లను పునరావృతం చేయవద్దని సూచన
- మళ్లీ ప్రభుత్వానికే ఎక్కువ సమయం ఇస్తున్న బాబు
- ఇకపై పార్టీకే ఎక్కువ సమయం ఇస్తానని ఎన్నికల ముందు బాబు హామీ
- పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందంటున్న సీనియర్లు
- నేడు టీడీపీ పొలిట్‌బ్యూరో భేటీ



(మార్తి సుబ్రహ్మణ్యం)

అధికారం కోసం ఐదేళ్లపాటు ఆవురావురమంటూ ఎదురుచూసిన తెలుగు తమ్ముళ్లు.. ఇప్పుడు పదవుల కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. గత ఎన్నికల్లో ప్రత్యక్షంగా కష్టపడ్డనేతలు, తెరవెనుక పనిచేసిన ప్రముఖుల నుంచి.. జనసేన–బీజేపీ పొత్తులో టికెట్లు కోల్పోయిన త్యాగధనులు.. చివరకు గత ఎన్నికల్లో పార్టీ కోసం వివిధ రూపాల్లో పనిచేసిన మిగతా.. 12లో







- గుంటూరులో డాక్టర్ ప్రభావతి బిల్డింగ్.. ప్రత్యేకం!
- రఘురామకృష్ణంరాజును చిత్రహింలు పెట్టిన నాటి సీఐడీ
- ఆయనకు గాయాలేమీ లేవని సర్టిపై చేసిన డాక్టర్ ప్రభావతి
- సంబంధం లేని వైద్యులతో రఘురామరాజుకు వైద్య పరీక్షలు
- కేసు షీటు కూడా ఇవ్వని దారుణం
- గుంటూరు వైద్యుల నివేదికను కొట్టిపారేసిన సికింద్రాబాద్ మిలటరీ వైద్యులు
- కాళ్లకు గాయాలయ్యాయని ధృవీకరణ
- డాక్టర్ ప్రభావతి భర్త వైసీపీలో కీలకనేత
- అందుకే రఘురామరాజుకు వ్యతిరేకంగా సర్టిఫికెట్
- అందుకు నజరానాగా ప్రభావతి బిల్డింగుకు అడ్డగోలు సేచ్ఛ
- వచ్చిన అనుమతులకంటే అదనపు నిర్మాణాలు
- ఇచ్చింది మూడు.. కడుతున్నది ఐదు ఫోర్లు
- పేరు రెడెన్షియల్.. తీరు పక్కా కమర్షియల్
- సెల్లారుకు ఎవరు అనుమతి ఇచ్చారు?
- రోడ్డు ముద్దుకొచ్చి దర్జాగా మరీ కబ్జా
- అక్కడ రోజూ గంటలపాటు ట్రాఫిక్ జామ్
- చర్యలకు భయపడిన నాటి జీఎంసీ బాసులు
- ప్రభుత్వం మారినా ఇంకా అదే సుఖనిద్ర
- రఘురామరాజు కేసులో ఇదో 'క్విడ్ ప్రో కో'
- సర్కారు మారినా ఇంకా కొనసాగుతున్న ప్రభావతి బిల్డింగ్ అదనపు అక్రమ నిర్మాణ పనులు

## రఘురామరాజు.. సీఐడీ దెబ్బలు..
# ఒక క్విడ్ ప్రో కో!



(అన్వేష్)

డాక్టర్ ప్రభావతి పేరు విన్నారా?.. వినలేదా? ఓకే.. ఓకే.

పోనీ.. నాటి వైసీపీ రెబెల్ ఎంపి రఘురామకృష్ణంరాజును సీఐడీ పోలీసులు హైదరాబాద్ నుంచి ఎత్తుకెళ్లి, గుంటూరు ఆఫీసులో చావచితగ్గొట్టి.. పాదాలను పచ్చడి చేస్తున్న దాడి దృశ్యాలను 'ప్యాలెస్ పాలకుడి'కి లైవ్‌లో చూపించి, వికృతానందం పొందిన ఘటన గుర్తుందా?

యస్. అదే కేసులో రాజుకు కించిత్తు దెబ్బకూడా తగలలేదని, అయన పాదాలు కడిగిన ముత్యంలా ఉన్నాయంటూ, నాటి గుంటూరు జనరల్ ఆసుపత్రి బాసు డాక్టర్ ప్రభావతి క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చి.. సర్కారుకు అనుకూలంగా సంతగించిన వైనం గుర్తుందా?..

అవును.. ఆ ప్రభావతే.. ఈ డాక్టర్ ప్రభావతి!

ఎప్పుడో జరిగిన యవ్వారం ఇప్పుడెందుకు గుర్తుకొచ్చిందనేకదా అందరి డౌటనుమానం?

మామూలుగా అయితే గుర్తుండేది కాదు. కానీ ఆ క్విడ్ ప్రో కో కేసు తాలూకు పనులు ఇంకా కొనసాగుతున్నాయ్.. అదీ అసలు యవ్వారం. ఇక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్‌లో, మెయిన్‌రోడ్‌పై దర్జాగా జరుగుతున్న డాక్టర్ ప్రభావతి బిల్డింగ్ రోడ్డు కబ్జా కథేమిటో తెలుసుకుందాం.

అది కరోనా కల్లోల కాలం.. ఆ సమయంలో నాటి సీఎం జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా గళం విప్పి, ఒంటికాలితో లేచి నాటి సర్కారుపై సమరశంఖం పూరించిన నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజును.. సీఐడీ పోలీసులు అర్ధరాత్రి హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లోకి చొరబడి ఎత్తుకొచ్చి, గుంటూరులో పడేశారు. ఆ సందర్భంగా ఆయనను గుంటూరు సీఐడీ ఆఫీసులోనే ఇంటరాగేషన్ చేశారు.

ఆ సమయంలో సీఐడీ పోలీసులు, రఘురామరాజుపై చిత్రహింసలకు పాల్పడ్డారు. తనను మిగతా.. 2లో

### జగన్ అక్రమాస్తుల కేసు
## విచారించాల్సిందే

- సీబీఐ అఫిడవిట్లపై న్యాయమూర్తి షాక్
- కేసు ప్రారంభం కాకుండా ఇన్ని కేసులా?
- ఎందుకీ అనవసర కాలయాపన?
- డిశ్చార్జి పిటిషన్లు వేస్తున్నారన్న రఘురామరాజు న్యాయవాది
- సీబీఐ సుప్రీం మార్గదర్శకాలు పాటించాల్సిందే
- రఘురామరాజు పిటిషన్‌లో జగన్‌రెడ్డికి సుప్రీంకోర్టు ఝలక్

5లో

"డిశ్చార్జి పిటిషన్ల ద్వారా తన అక్రమాస్తుల కేసులను వ్యూహాత్మకంగా కాలయాపన చేస్తున్న వైకాపా అధినేత, మాజీ సీఎం జగన్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఆయనపై విచారణ ప్రారంభించాల్సిందేనని సుప్రీంకోర్టు విస్పష్టంగా ఆదేశాలు జారీ చేసింది. మళ్లీ జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న జగన్‌కు ఇది శరాఘాతమే."





### దేశ ఆర్థిక వ్యవస్థలో
## గనుల పాత్ర కీలకం

- ఉపాధి కల్పన, ఆర్థికాభివృద్ధిలో మైనింగ్ రంగం పాత్ర మరువలేనిది
- దేశంలో ఉన్న ఖనిజవనరులను సద్వినియోగం చేసుకోవాలన్న కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
- మైనింగ్ రంగం అభివృద్ధికోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం
- సుస్థిరాభివృద్ధితో మైనింగ్ రంగంలో ముందుకెళ్తున్న సంస్థలకు 5 స్టార్ రేటింగ్స్ ప్రదానం
- వచ్చే ఏడాది 7 ఉత్తమ సంస్థలకు 7స్టార్ రేటింగ్స్ కూడా అందిస్తామని వెల్లడి

2లో

## 6,840 ఎకరాల భూమిని రూ.529 కోట్లకు కొట్టేయాలని కుట్ర!

- ఏపీఐఐసీ భూములైనా పట్టించుకోని వైనం
- బ్యాంకులు ఎవరితో చేతులు కలిపాయో బయట పెట్టాలి
- కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్

మంగళగిరి, మహానాడు:

జగన్ ఐదేళ్ల పాలనలో పాపాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. నాడు లేపాక్షి భూముల్లో ఈడీ కేసుల్లో



ఇరుక్కున్న జగన్... 2019లో అధికారంలోకి వచ్చాక ఆ 8,884 ఎకరాల భూములను కారు చౌకగా రూ.500 కోట్లకు కొట్టేయాలని కుట్ర పన్నారు. ఈ ఎనిమిది వేల ఎకరాల్లో 5,811 ఎకరాలు అసైన్డ్ భూములు కాగా, మిగిలిన 3,032 ఎకరాలు ప్రభుత్వ భూములు. గతంలో సైన్స్ అండ్ టెక్నాలజీకి మిగతా.. 2లో

### నేతన్నల జీవితాల్లో
## వెలుగులు నింపుతాం..

- చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దుకు ప్రయత్నాలు
- నెలలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలను ప్రోత్సహిద్దాం
- గత ప్రభుత్వం చేనేతలకు ఇచ్చే ప్రోత్సాహకాలన్నీ రద్దు చేసింది
- ఐదేళ్ల పాలనలో ఏ శాఖలో చూసినా విధ్వంసమే కనిపిస్తోంది
- ఫోటోలకు వందల కోట్లు తగలేసిన గత ప్రభుత్వం.. చేనేతల సంక్షేమంపై దృష్టి పెట్టలేదు.
- చేనేత కార్మికుల గృహాలకు సౌరవిద్యుత్ సదుపాయం కల్పిస్తాం
- ఆగస్టు 15 నుండి మళ్లీ అన్న క్యాంటీన్లు
- రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో జలకళ సంతోషకరం
- విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న సీఎం
- భార్య భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం చంద్రబాబు



విజయవాడ, మహానాడు:

నెలలో ఒక రోజు అందరం చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల ప్రగతికి తోడ్పాటును అందిద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడ మేరీస్ స్టెల్లా కళాశాలలో జరిగిన వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల మాల్ ను సందర్శించారు. కార్మికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చేనేత కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. 'టీడీపీ ఆవిర్భావం మిగతా.. 12లో

## ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం

- అధికారం అనుభవించడానికి కాదు అది ఓ బాధ్యత
- నాలుగు ఐదు నెలల్లోనే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులు
- ఆదిలాబాద్ జిల్లా పిప్రి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- చేతులు పట్టుకొని మీ భూములు దున్నిస్తాం.. రుణాలు సైతం ఇస్తాం

ఆదిలాబాద్,మహానాడు:

ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. భూ పోరాటాల ద్వారా సంక్రమించిన భూములపై హక్కులు తిరిగి వారు పొందేందుకు ప్రజల మధ్య చర్చ జరగాలి.. అసెంబ్లీ లోను చర్చ జరిపిస్తాం.. అందరి ఆమోదంతో సమగ్ర భూ చట్టం మిగతా.. 12లో






బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

3లో



నష్టపరిహారం చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం ఇంటిని కూల్చేసింది!

9లో



వయనాడ్ బాధితులకు రెబెల్ స్టార్ ప్రభాస్ 2 కోట్ల విరాళం

9లో



మంత్రిమండలి సమావేశం నిర్ణయాలు

10లో

# 6,840 ఎకరాల భూమిని రూ.529 కోట్లకు కొట్టేయాలని కుట్ర!

(మొదటిపేజీ తరువాయి..)

ఈ భూములను ఇస్తే శ్యాం ప్రసాద్ రెడ్డి వాటిని బ్యాంకులో కొదవపెట్టారు. అది ప్రభుత్వ భూమి అని తెలిసినా నాటి అధికారులు అక్రమంగా వేల కోట్ల లోన్లు ఇచ్చారు. తిరిగి డబ్బులు కట్టకపోవడంతో కొదవ పెట్టిన భూములు ఇవ్వాలంటూ బ్యాంకు ఒత్తిడి చేసి ట్రిబునల్‌లో ఫిర్యాదు చేశాయని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఇక్కడి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు.

అసలు గవర్నమెంట్‌కు సంబంధం లేకుండా ఆ భూములకు రూ. ఇవ్వాల్సిన 4 వేల కోట్లు చిల్లర అవసరంలేదని.. 5 వందల కోట్లు ఇస్తే చాలని బ్యాంకులే డిసైడ్ చేసి వైసీపీ నేతలతో కుమ్మక్కై జగన్ రెడ్డి బంధువు మేనమామ రవింద్ర నాథ్ రెడ్డి ఆ భూములను రూ. 501 కోట్లకు కట్టబెట్టడానికి యత్నించాయి. ఆ భూములకోసం రూ. 50 కోట్లు ఇచ్చిన రవింద్రనాథ్ రెడ్డి మిగిలిన డబ్బులు కట్టలేనని చెప్పి.. అదే భూములకు కడపకు చెందిన సుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డిలు తక్కిన డబ్బులు కడతారని బ్యాంకులతో అక్రమ ఒప్పందం చేసుకున్నారు. బ్యాంకులు సరే అన్నాయి. కాని అసలు ఆ భూమి ఏపీఐఐసీకి చెందినది బ్యాంకులు అలా అక్రమంగా కారు చౌకగా భూములు అమ్మేయడానికి వాటికి అధికారం లేదు. ఎన్ఫోర్స్ మెంట్ జోక్యం, ట్రిబునల్ తీర్పులతో ఆ భూముల అమ్మకానికి అడ్డుపడినట్లైంది.

### బ్యాంకులు ఎందుకు 10శాతం కోరుకున్నాయి?

ఎస్బీఐ, ఐడీబీఐ, సిండికేట్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరాబ్యాంక్, ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంక్, ఎస్ఆర్ తో పాటు పలు ప్రైవేట్ బ్యాంకులు నాలువేల కోట్లు ఇచ్చి ఎందుకు 90% వద్దనుకుని 10%నే కోరుకుంటున్నాయి. ఎవరు ఎవరితో మిలాకత్ అయ్యారు. ఎవరు ఎవరిని మోసం చేస్తున్నారు?. ఇది డేలైట్ మోసం. మొత్తం ఎమిమిది వేల ఎకరాల్లో మరో నాలుగువేల ఎకరాలు ఉండగా అందులో రెండువేల ఎకరాలకుపైగా శ్యాంప్రసాద్ రెడ్డి ఢిల్లీకి చెందిన గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనేసంస్థకు రూ. 238 కోట్లకు అమ్మేస్తూ.. రూ. 5 కోట్లు అడ్వాన్స్ తీసుకున్నారని విజయ్‌కుమార్ ఆరోపించారు. ఈడీ కేసులు పెట్టడంతో అది రిజిస్ట్రేషన్ కాలేదు. ఇది అంతా జరిగి దాదాపు దశాబ్ధం జరిగిపోయింది.

లేపాక్షి భూములకోసం ఐదు కోట్లు ఇచ్చామని నేడు అది వడ్డీతో పాటు రూ. 28 కోట్ల చిల్లర అయ్యిందని... అందుకని ఆ 2,650 ఎకరాలను తమకు ఇచ్చేయాలని ఢిల్లీకి చెందిన గ్లోబల్ ఎమర్జింగ్ మార్కెట్ ఇండియా ప్రైవెట్ లిమిటెడ్ డిమాండ్ చేస్తోంది. దానికోసం బెంగులూరు ట్రిబునల్, చెన్నై ట్రిబునల్ ను ఆశ్రయించింది. అసలు భూములు ఎవరివో పూర్తి విచారణ చేయకుండా ఆ భూములను ఇవ్వడానికి అనుకూలంగా ఆ ట్రిబునల్స్ తీర్పు ఇవ్వడం దారుణం. ఈ భూములపై రేపో మాపో సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వబోతుంది. సుప్రీం కోర్టు గ్లోబల్ కు అనుకూలంగా తీర్పు ఇస్తే రూ. 25 కోట్లకే ఆ 2,650 భూములు వెళ్లిపోతాయి.

అసలు నాలువేల కోట్లకుపైగా తాకట్టు పెడితే ఎందుకు బ్యాంకులు ఐదు వందల కోట్లు మిలాకత్ అయ్యాయో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తేల్చి రైతుల భూములను, ప్రభుత్వ భూములను నేటి కూటమి ప్రభుత్వం కాపాడాలి... బ్యాంకులు చేసిన మోసాన్ని బయట పెట్టాలి. లేదా ప్రభుత్వం తరపున బిడ్ వేసి ఆ ఐదువందల కోట్లకు లేపాక్షి భూములను కూటమి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఈడి జప్తు చేసిన భూములను రిలీజ్ చేయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# దేశ ఆర్థిక వ్యవస్థలో గనుల పాత్ర కీలకం

ఢిల్లీ,మహానాడు: దేశ ఆర్థికాభివృద్ధిలో గనుల రంగం పోషిస్తున్న పాత్ర కీలకమని రానున్న రోజుల్లో దేశం గనుల రంగంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా మరింత కృషి జరగాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ సంఖ్యలో ఉపాధి కల్పిస్తున్నది మైనింగ్ పరిశ్రమే అని ఆయన అన్నారు.

బుధవారం ఢిల్లీలోని అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో దేశవ్యాప్తంగా అత్యున్నత ప్రమాణాలతో, సుస్థిరాభివృద్ధి నిబంధనలకు అనుగుణంగా మైనింగ్ చేస్తున్న 68 సంస్థలకు కేంద్రమంత్రి 5 స్టార్ అవార్డుల ప్రదానం చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో తెలంగాణ నుంచి 5, ఆంధ్రప్రదేశ్ నుంచి 5 మైనింగ్ సంస్థలున్నాయి.

అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ అవార్డులు పొందిన వారందరినీ హృదయపూర్వకంగా అభినందించారు. మైనింగ్ రంగంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు, పర్యావణాన్ని కాపాడేందుకు పనిచేస్తున్న వారందరినీ అభినందించడం కేంద్రప్రభుత్వం బాధ్యతన్నారు. ఈ అవార్డులు మైనింగ్ రంగం చేస్తున్న కృషిని ప్రోత్సహించడానికేనని ఆయన పేర్కొన్నారు.

ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ హైదరాబాద్‌లో ఓ వర్క్ షాప్ నిర్వహించారని గుర్తు చేసిన కేంద్రమంత్రి ఆ కార్యక్రమంలో మైనింగ్ పరిశ్రమ ప్రతినిధులు ఇచ్చిన సూచనల ఆధారంగా కొత్త నిబంధలను నిర్దేశించుకుని ముందుకెళ్తున్నామన్నారు. మైనింగ్ రంగం, మంత్రిత్వ శాఖ సమన్వయంతో పనిచేస్తూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అపారమైన ఖనిజ సామర్థ్యం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన ప్రకారం భారతదేశం ఈ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. క్రిటికల్ మినరల్స్ ను విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నామని, మన దేశంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మైనింగ్‌లో సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధితోపాటుగా పర్యావరణాన్ని కాపాడేదిశగా పనిచేయాలని మైనింగ్ కంపెనీలకు కిషన్ రెడ్డి సూచించారు. గనుల భద్రత, కార్మికుల భద్రత, ఉత్పత్తిని పెంచడం, పర్యావరణ పరిరక్షణ.. వంటి అంశాల్లో సాంకేతికత వినియోగం చాలా అవసరమని ఆయన అన్నారు. ఇటీవల బడ్జెట్లో 25 క్రిటికల్ మినరల్స్ మీద కస్టమ్స్ డ్యూటీని కేంద్రం తొలగించిందని, దీని ద్వారా దేశంలో క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్ మెరుగుపడుతుందని కిషన్ రెడ్డి చెప్పారు.

'భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. రానున్న రోజుల్లో 3వ ఆర్థిక వ్యవస్థగా మారాలి. ఈ దిశగా మైనింగ్ రంగం తమ సామర్థ్యానికి అనుగుణంగా పనిచేయాలి' అని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీశ్ చంద్ర దూబే, గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, అదనపు కార్యదర్శి లోహియా, ఐబీఎం సెక్రటరీ జనరల్ పీఎన్ శర్మ,తోపాటు వివిధ రాష్ట్రాల గనుల శాఖ ఉన్నతాధికారులు, అవార్డు గ్రహీతలు, మైనింగ్ రంగ ప్రముఖులు పాల్గొన్నారు

# భావితరాలకు డొక్కా సీతమ్మ దాతృత్వం తెలియాలి

- 'భోజన' పథకానికి అన్నపూర్ణ పేరు సబబు
- సర్కారు నడిపే కాంటీన్లకు ఎన్టీఆర్ పేరు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపాదన



విజయవాడ, మహానాడు: ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ప్రారంభించే కాంటీన్లకు పేరు ఖరారు విషయంలో ఒక ఆసక్తికర చర్చ చోటు చేసుకొంది. వీటికి ఎన్టీఆర్ పేరుతో అన్నా కాంటీన్లు అని కొనసాగించాలా, డొక్కా సీతమ్మ పేరు కూడా జోడించాలా అనే చర్చ వచ్చింది. ఈ సందర్భంగా 2019 వరకూ ఉన్న విధంగా అన్నా కాంటీన్లు అని కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి నిర్ణయించిన క్రమంలో కాంటీన్లకు ఎన్టీఆర్ పేరును కొనసాగించవచ్చని ప్రతిపాదనను ముందుకు తీసుకువెళ్లారు.


డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని కొన సాగిస్తే ప్రతి విద్యార్థికి సీతమ్మ గొప్పదనం తెలుస్తుందని, పాఠశాల స్థాయిలో విశిష్ట వ్యక్తులు, దాతృత్వం కలిగినవారి పేర్ల మీద పథ కాలు ఉండటం వల్ల భావితరాలకు మేలు కలుగుతుందని పవన్ అభిప్రాయ పడ్డారు.

స్కూలు విద్యార్థులకు భోజనం అందించే పథకానికి డొక్కా సీతమ్మ పేరు ఉండటం వల్ల భావి తరాలకు విలువలు అందించగలమన్నారు. అలాగే పేదలకు కిలో రూ. 2కు బియ్యం అందించే పథకం తీసుకువచ్చిన ఎన్టీఆర్ పేరుతో అన్నా కాంటీన్లు నిర్వహణ సముచితమన్నారు.



# రఘురామరాజు.. సీఐడీ దెబ్బలు..

# ఒక క్విడ్ ప్రో కో!



కొడుతున్న దృశ్యాలను జగన్‌రెడ్డికి చూపించి వికృతానందం పొందారని, ఈ ఘటనకు సీఐడీ చీఫ్ సునీల్, విజయపాల్ బాధ్యులని స్వయంగా రఘురామరాజే మీడియాకు వెల్లడించారు. పార్లమెంటులో ప్రివిలేజీ మిటీ, మానవ హక్కుల సంఘం, లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. అది వేరే కథ.

అప్పుడు రఘురామరాజును కోర్టులో ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయనకు వైద్యపరీక్షలకు జడ్జి రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఆ ప్రకారంగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో, రాజుకు పరీక్షలు నిర్వహించారు. అయితే ఆయనకు ఎలాంటి గాయాలు లేవని నాటి సూపరెంటెండెంట్.. డాక్టర్ ప్రభావతి కోర్టుకు నివేదిక ఇచ్చారు.

కారణం.. డాక్టర్ ప్రభావతి భర్త అప్పటి అధికారపార్టీ వైసీపీ లీగల్ సెల్‌లో క్రియాశీల నేత కావడమేనని, అందుకే తప్పుడు రిపోర్టు ఇచ్చారని ఎంపీ రాజు అప్పుడే ఆరోపించారు. అసలు తనను ప్లాన్ బీలో భాగంగా.. ఆసుపత్రిలోనే చంపించేందుకు ఒక కార్డియాలజిస్టును కూడా సిద్ధం చేశారని, ఆయన పేరును ప్రత్యేకంగా సిఫార్సు చేశారని.. ఇప్పటి ఉండి ఎమ్మెల్యే రఘురామరాజు ఇటీవలే వెల్లడించిన విషయం తెలిసిందే.


డాక్టర్ ప్రభావతి నివేదికపై నమ్మకం లేని రఘురామరాజు రోడ్డు మార్గంలో పోలీసు భద్రత నడుమ సికింద్రాబాద్ మిలటరీ ఆసుపత్రికి వెళ్లడం, అక్కడ ఆయన పాదాలకు అయిన గాయాలు నిజమేనని మిలటరీ డాక్టర్లు ధృవీకరించడం జరిగిపోయింది. దానితో డాక్టర్ ప్రభావతి, వైసీపీ నేత అయిన తన భర్త ఒత్తిడి మేరకే తప్పుడు నివేదిక ఇచ్చారన్నది తేలిపోయినట్లయింది.

అదే సమయంలో సికింద్రాబాద్ మిలటరీ వైద్యులపై నాటి టీటీడీ జేఈఓ ధర్మారెడ్డి ఒత్తిళ్లు చేసి, డాక్టర్ ప్రభావతి నివేదిక నిజమని సర్టిఫై చేయాలని కోరిన వైనాన్ని రాజు బట్టబయలు చేశారు. ఎందుకంటే ధర్మారెడ్డి కూడా డిఫెన్స్ సర్వీసు కాబట్టి.


ఎన్నికల్లో వైసీపీ అధికారం కోల్పోయి, టీడీపీ గద్దెనెక్కిన తర్వాత సీఐడీ చీఫ్ సునీల్ సహా.. నాటి ఘటనలో పాల్గొన్న వారిపై రఘురామరాజు పోలీసులకు ఫిర్యాదు చేయడం, వారు దానిని ఎఫ్ఐఆర్ చేయడం చకచకా జరిగిపోయింది. అయితే ఇప్పటివరకూ ఆ కేసు విచారణ అధికారి ఎవరో తెలియదు. కేసు ఇదీ రఘురామకృష్ణంరాజు.. సీఐడీ.. డాక్టర్ ప్రభావతి కథ.

### సీన్ కట్ చేస్తే.. మళ్లీ అదే గుంటూరు..

### సీఐడీ ఆఫీసుకు కొద్దిగా దూరంలోని రెడ్డిపాలెం.



గుంటూరు రెడ్డిపాలెం-2 ఇన్నర్ రింగ్‌రోడ్ చాలా చిన్నది. కానీ ట్రాఫిక్ ఎక్కువ. విజయవాడ వెళ్లేందుకు అది దగ్గరదారి. అందుకే అక్కడ రోజూ గంటలపాటు ట్రాఫిక్ జామవు తుంటుంది. ఇప్పుడు అక్కడ ఒక పెద్ద భవనం నిర్మాణంలో ఉంది. సుమారు ఆరు అడుగుల రోడ్డును మింగేస్తూ, నిర్భయంగా రోడ్డు ముందుకొచ్చి భవనం కడుతున్న దృశ్యం దర్శనమిస్తోంది.



మూడు ఫ్లోరకు అనుమతి తీసుకుని ఐదు ఫ్లోర్లు అడ్డగోలుగా కడుతున్న ధిక్కారం సర్కారును వెక్కిరిస్తోంది.

ఫలితంగా అసలే చిన్న రోడ్డుపై ఆరడుగులు ముందు కొచ్చి కడుతున్న భవనం వల్ల ఇంకా ట్రాఫిక్ జాం. ఆ భవనం పేరు ప్రభావతి బిల్డింగ్. ఆ బిల్డింగ్‌కు ఆ పేరే పెట్టారు మరి.


ఇంతకూ ఈ ప్రభావతి ఎవరంటే.. నాడు రఘురామ కృష్ణంరాజును పోలీసులు చావ చితగ్గొట్టినప్పటికీ.. ఆయన శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, ఆయన నిక్షేపంగా ఉన్నారంటూ జగన్ సర్కారుకు అనుకూల నివేదిక ఇచ్చిన ఆ డాక్టర్ ప్రభావతి బిల్డింగే ఈ ప్రభావతి బిల్డింగ్.

రవికుమార్ పేరుతో మునిసిపల్ కార్పొషన్‌కు రెసిడెన్షియల్ బిల్డింగ్ నిర్మాణం కోసం 2022, ఫిబ్రవరి 4న పెట్టుకున్న దరఖాస్తు అది. ఆ దరఖాస్తు ప్రకారం.. ప్రభావతి బిల్డింగుకు స్టిల్ట్ ప్లస్ మూడు ఫ్లోర్లతో రెసెడెన్షియల్ భవన నిర్మాణానికి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ టన్‌ప్లానింగ్ అనుమతి ఇచ్చింది. ఆ ప్రకారంగా స్టిల్ట్ ఫ్లోర్‌లో 76.26 స్క్వేర్ మీటర్లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 99.56 స్క్వేర్ మీటర్లు, మొదటి-రెండు ఫ్లోర్లలో 199.12 స్క్వేర్ మీటర్ల మేరకు ప్రభావతి భవనం నిర్మించాలి. ఇంక అంతకుమించి అదనపు నిర్మాణాల ముచ్చటే ఆ పత్రంలో లేదు.

కానీ అదేదో సినిమాలో నూతన్‌ప్రసాద్ చెప్పినట్లు.. ఊరుమనదే తోసెయ్ మాదిరిగా.. అప్పట్లో ప్రభుత్వం మనదే కాబట్టి.. అందునా రఘురామరాజును సీఐడీ కొట్టిన కేసులో సర్కారుకు శ్రమదానం చేసి, జగన్న పెదవులపై 'షిక్కటి షిరునువ్వు' పూయించారు కాబట్టి.. కార్పొరేషన్ నుంచి తీసుకున్న అనుమతులను తుంగలోతొక్కి, తమకు నచ్చిన సొంత నిర్మాణానికి తెరలేపారు.

మరి ఇవన్నీ రోజూ ఒళ్లంతా కళ్లు చేసుకుని తిరిగే టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలియదా అంటే.. తెలుసు. కాకపోతే పట్టించుకోరంతే. కారణం 'మామూలే'. పైగా జగనన్న పార్టీ నాయకుడు కదా? చర్యల కొరడా ఝుళిపిస్తే కొంపకొల్లేరయి, శంకరగిరిమాన్యాలు పట్టడం ఎందుకన్న భయం. ఏబీ వెంకటేశ్వరరావు, ఎల్వీ అన్న లాంటివారికే దిక్కు లేదు. ఇక తామెంత? అందుకే ఆ భయంతోనే అధికారులు మత్తులో కళ్లు మూసుకున్నారు.

ప్రస్తుతం ప్రభావతి బిల్డింగ్ నిర్మాణం.. నిబంధనలకు పాతరేసి, వాయువేగంతో నిర్మాణమవుతోంది. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో లేదు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయినా సరే.. లెక్కలేకుండా, ఇంకా తమ వైసీపీ సర్కారే ఉందన్న ధీమాతో నిబంధనలసు సమాధి చేసి, బిల్డింగ్‌ను శరవేగంగా కడుతున్నారు. అనుమతి పత్రంలో లేని సెల్లార్ కడుతున్నారు. సెల్లార్ కట్టాలంటే బోలెడు అనుమతుల వ్యవహారాలు, సవాలక్ష కొర్రీలు దాటాలి. కానీ ప్రభావతి బిల్డింగ్‌కు అవేమీ అడ్డురాలేదు. ఎందుకంటే అది నాటి వైసీపీ సర్కారు ఇచ్చిన భరోసా కాబట్టి!


Guntur Municipal Corporation
TOWN PLANNING SECTION
BUILDING PERMIT ORDER

To,
Sri/Smt.
GULAKAVARAPU RAVI KUMAR S/O LATE VENKATA SUBBAIAH
4-2-8.A, 1st Lane 4th Cross Road Ramannapet, Guntur, Guntur

| | | |
|---|---|---|
| Permit No. | : | 1021/0148/B/GNTC/RP2/2022 |
| DATE | : | 04 February, 2022 |

Sir / Madam,

Sub: Building Permission - Construction of 'Individual Residential Building' - Approval - Granted - Reg"

Ref: Your Application Dated: 31 January, 2022 u/s 388, 428 & 433 of HMC Act, 1955, 108 & 110 of APCRDA act 2014 and A.P.Building Rules 2017.

పైగా అనుమతి తీసుకున్నది రెసిడె న్షియల్ పర్పస్. అంటే నిర్మాణాలు కూడా వందకు వందశాతం దానినే అనుసరించాలి. కానీ దాన్ని నిర్భయంగా కమర్షియల్‌గా మార్చేసి.. స్టిల్ట్ ఫ్లోర్‌లో కమర్షియల్ షోరూం కట్టారు. మిగిలిన ఫ్లోర్లదీ అదే కథ. పోనీ ఇచ్చిన అనుమతుల ప్రకారం.. సెట్‌బ్యాక్ ఏమైనా వదిలారా అంటే.. నిర్భయంగా, సుమారు ఆరడుగులు ముందుకొచ్చి కట్టేశారు. 'అంత పద్ధతి'గా బిల్డింగ్ కడుతున్నారన్నమాట!

నిర్మాణంలో ఉన్న ప్రభావతి బిల్డింగ్ భవనాన్ని.. దానికి అటు ఇటుగా ఉన్న మిగిలిన భవనాలకు పరిశీలిస్తే.. నిబంధనలను ఎన్ని కిలోమీటర్ల లోతున పాతరేశారో అర్ధమవుతుంది. 'పిల్లిగుడ్డిదైతే ఎలుక ఏదో చూపించింద'న్న ముతక సామెత.. ప్రభావతి బిల్డింగ్ నిర్మాణంలో స్పష్టంగా కనిపిస్తోంది.

ఇదే పని ఏ సామాన్యుడో చేస్తే మాత్రం, టౌన్‌ప్లానింగ్ అధికారులు అగ్గిరాముళ్లయిపోతారు. నోటీసులు పంపి నానా గత్తర చేస్తారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే, బుల్డోజరు తీసుకువచ్చి కూల్చిపారేస్తారు. మరి ప్రభావతి బిల్డింగ్ లోనే ఎందుకు మినహాయింపులంటే.. ఆ సామాన్యులంతా రఘురామకృష్ణంరాజులు కాదు. వారిని సీఐడీ పోలీసులు చావచితకొట్టలేదు కాబట్టి! పోలీసులు కొట్టలేదని ప్రభావతులు సర్టిఫై ఇవ్వలేదు కాబట్టి!!. అంతకుమించి.. వారెవరూ వైసీపీ నాయకులు కాదు!!! జస్ట్ ఇదో క్విడ్ ప్రో కో. ఇంకా అర్థం కాలేదా?.. రఘురామకృష్ణంరాజును చావచితగొట్టి, సూరి బావ మాదిరిగా, జగనన్న కళ్లలో మెరుపులు చూపినందుకు ప్రభావతి బిల్డింగు అడ్డగోలు నిర్మాణానికి ఇచ్చిన నజరానా అన్నమాట.

అది ఓకే. అప్పుడ ంటే జగనన్న అధికారంలో ఉన్నారు కాబట్టి అన్నీ అడ్డగోలుగా చేశారు. మరి చంద్రన్న సర్కారు వచ్చి రెండునెలలవుతోంది కదా? ఇంకా ప్రభావతి బిల్డింగుపై మున్సిపల్ అధికారులు చర్యల కొరడా ఎందుకు ఝుళిపించలేదు? నిర్భయంగా ఆరడుగులు మోర ఎత్తుకుని ముందుకువచ్చిన ఆ భవన అక్రమ నిర్మాణాలను, ఎందుకు కూల్చివేయలేదన్నదే ఆశ్చర్యం. అంటే.. పాలకులు ఎవరున్నా.. పార్టీలు మారినా.. అధికారులు వాళ్లే కదా?.. అద్గదీ సంగతి!

అయితే.. తాను వచ్చి ఏడాదే అవుతోంది కాబట్టి తనకు ఈ విషయం తెలియదని, వివరాలు తెలుసుకుని చర్యలు తీసుకుంటానని గుంటూరు సిటీప్లానర్ ప్రదీప్ 'మహానాడు'కు వివరణ ఇచ్చారు. ప్రభావతి బిల్డింగ్‌పై అధికారుల ప్రభావం ఇంకా ఎంతవరకూ పనిచేస్తుందో చూడాలి.

3

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 08, ఆగస్టు 2024

# బిట్రగుంట రైల్వే సెంటర్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- రైల్వే శాఖ మంత్రికి ఎంపీ వేమిరెడ్డి

**ఢిల్లీ, మహానాడు:** నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీ...నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే సెంటర్ ప్రాధాన్యాన్ని వివరిస్తూ లేఖ అందించారు. అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యతను అందులో వివరించారు.

బ్రిటిష్ హయాంలో బిట్రగుంట రైల్వే స్టేషన్ కు చాలా ప్రాధాన్యత ఉండేదని, దక్షిణ భారతదేశంలో ఒక చారిత్రక పాత్ర పోషించిందన్నారు.

గతంలో అన్ని మౌలిక సదుపాయాలు కలిగి చిన్న ఇంగ్లండ్‌గా ప్రసిద్ధి చెందిందని వివరించారు. దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 420 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి–16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు, గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20– 45 కి.మీ.ల దూరంలో ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించారు.

స్టీమ్ లోకోమోటివ్స్ ఉన్నకాలంలో బిట్రగుంట స్టేషన్ 24 గంటలూ పనిచేసేదని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. అన్ని వనరులు ఉన్న బిట్రగుంట రైల్వే సెంటర్‌ను అభివృద్ధి చేస్తే రైల్వేలకు మంచి ఆదాయం సమకూరడంతో పాటు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి సహాయపడుతుందని వివరించారు. చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ICF)కి సంబంధించి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల యూనిట్‌ను బిట్రగుంటలో ఏర్పాటు చేయవచ్చని పేర్కొన్నారు. ఇన్ని వసతులు ఉన్న బిట్రగుంట రైల్వేసెంటర్‌ను పరిశీలించి సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# జర్నలిస్టు సంక్షేమానికి కృషి

- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు
- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

**వినుకొండ, మహానాడు:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్ల గల కల్యాణ మండపంలో బుధవారం సీనియర్ జర్నలిస్ట్ రాజవరపు ప్రకాష్ రావు అధ్యక్షతన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడారు. జర్నలిస్టుల అభ్యున్నతికి ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.

అలాగే జర్నలిస్ట్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు తదితర మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నివేశన స్థలాలు లేని జర్నలిస్టులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని తెలిపారు. 25 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో జర్నలిస్టులు అందించిన సహాయ సహకారాలను తాను మరువలేనని వారికి రుణపడి ఉన్నానని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే జర్నలిస్టులు వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సలహాలు,




సూచనలు అందించి జర్నలిస్టులందరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించారు. అనంతరం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గ జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన ప్రమాద బీమా కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ జర్నలిస్టులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో చేనేతకు పూర్వ వైభవం తెస్తాం..

- రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

**విజయవాడ, మహానాడు:** రాష్ట్రంలో చేనేతకు పూర్వవైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కృషిచేస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో నగరంలోని మేరీస్ స్టెల్లా కాలేజీ వద్ద ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి, విజయవాడ తూర్పు శాసనసభ్యుడు గద్దె రామమోహన్, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ జి.రేఖారాణి, ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ కమిషనర్ జి.వాణీ మోహన్, ఆప్కో ఎం.డి. పావనమూర్తి, సీఈవో రాఘవ నాయక్ తదితరులు చేనేత వాకథాన్‌ను ప్రారంభించారు. చేనేత వస్త్రాలు ధరిద్దాం.. చేనేత కళను ప్రోత్సహిద్దామంటూ పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికుల కుటుంబ సభ్యులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. పోగును వస్త్రంగా తయారుచేసి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాం చేనేతకు స్వర్ణయుగమని.. నేత కార్మికులకు రాజయోగమేనన్నారు. చేనేత కార్మికుల కష్టాలపై ముఖ్యమంత్రికి పూర్తి అవగాహన ఉందని, వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

రాష్ట్ర విభజన అనంతరం ఆయన నేతన్నలకు పూర్తి ఆసరాగా నిలిచారన్నారు. వారికి సుస్థిర జీవనోపాధికి వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేశారన్నారు. అయితే గత కొన్నేళ్లలో నేతన్నలకు సరైన ఆదాయం లేక, వారి ఉత్పత్తులు కొనేవారు లేక వలసపోయే పరిస్థితి వచ్చిందని.. ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయన్నారు. నిర్వీర్యమైన చేనేతకు మళ్లీ పూర్వవైభవం తెస్తామని, నేతన్నలను ప్రోత్సహించే క్రమంలో ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించాలని ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చేనేత వాకథాన్‌లో స్థానిక కార్పొరేటర్ దేవినేని అపర్ణ, ఆప్కో ఎండీ ఆర్.పవనమూర్తి, జాయింట్ డైరెక్టర్లు కన్నబాబు, ఎం.నాగేశ్వరరావు, ఎన్‌టీఆర్ జిల్లా చేనేత, జౌళి అధికారి ఎస్.రఘునందన్, ఎస్ఆర్ఆర్–సీవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సిజె వేదన సబబే

- విలేఖర్ల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్

**హైదరాబాద్,మహానాడు:** తెలంగాణ భవన్‌లో మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ విలేఖర్లతో మాట్లాడారు. మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ.... సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నిన్న కొన్ని వ్యాఖ్యలు చేశారు. జడ్జిల బాధలు ఆ సీట్లలో కూర్చుంటే తెలుస్తాయని ఆయన అన్నారు.

సుప్రీంకోర్టు బెంచీలు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో ఉండాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. లా కమిషన్, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ కూడా ఢిల్లీ, ముంబై, కోల్కతా, చెన్నై లేదా హైదరాబాద్ లో సుప్రీం కోర్టు బెంచ్ లు పెట్టాలని సూచించాయి.

కేంద్రప్రభుత్వం ఈ విషయంలో సానుకూలంగా ఉన్నా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికే రాజ్యాంగం ఆర్టికల్ 130 కే బెంచ్ లు ఏర్పాటు చేసే అధికారం ఉంది. నాలుగు చోట్ల సుప్రీం బెంచ్‌లు ఏర్పాటు చేయడం దేశ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని కొందరు అనవసర వాదన లేవనెట్టుతున్నారు. నేను 2015 లోనే ఎంపీగా సుప్రీం బెంచ్‌లు ఏర్పాటు ఆవశ్యకత ఉందని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపాదించాను.

దేశంలో 5.1కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 20 లక్షల కేసులు 30 యేండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. సుప్రీం కోర్టు కు 34 మంది జడ్జీలే ఉన్నారు. 64మంది ఉంటే తప్పేమిటి? తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు 24 మంది జడ్జిలే ఉండేవారు. కేసీఆర్ చొరవతో 2018లో 42 మంది జడ్జి లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో అప్పటి సీజే ఎన్ వి రమణ చొరవ కూడా ఉంది. ఏపీ హై కోర్టులో 37 మంది జడ్జి లే ఉన్నారు.

ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు నడుస్తున్నాయి. సుప్రీం బెంచ్‌లు నాలుగు చోట్ల ఏర్పాటు చేయడంతో పాటు సుప్రీం కోర్టు జడ్జిల సంఖ్యను 64కు పెంచాలి. ఫుల్ కోర్టు న్యాయవాదులు సుప్రీం బెంచీల ఏర్పాటును రకరకాల కారణాలతో వ్యతిరేకిస్తున్నారు. ఫుల్ కోర్టు తన వైఖరి మార్చుకుని సుప్రీం బెంచీల ఏర్పాటు చేసేందుకు ,జడ్జీల సంఖ్య పెంచేందుకు చొరవ చూపాలి.



బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచంలో భారత్ నాలుగో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం గా ఉంది. న్యాయవ్యవస్థ లో కేసుల పరిష్కారం వారీగా చూస్తే 142 దేశాల్లో 93 వ స్థానం లో ఉంది. సుప్రీం కోర్టు బెంచీల ఏర్పాటు విషయం లో ఫుల్ కోర్టు వాదన సమంజసంగా లేదు. సులు పెండింగ్ లో ఉంటే అది దేశ జీడీపీ పై ప్రభావం చూపుతుంది అని అన్నారు.

న్యాయ వ్యవస్థకు కేంద్ర బడ్జెట్‌లో 0.1 శాతం నిధులే కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోదు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో 33 జిల్లాలు ఏర్పాటు చేసి అంతటా కోర్టులు ఏర్పాటు చేసింది. కోర్టులను కంప్యూటీకరించింది. ఇది చాలా రాష్ట్రాల్లో లేదు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీం కొత్త బెంచీలు ఎర్పాటు చేయాలి జడ్జీల సంఖ్య పెంచాలి అని అన్నారు.

# వినుకొండపై నిర్లక్ష్యమే...
# జగన్ 'డొక్కు' పరిపాలనకు నిదర్శనం!

- ఎమ్మెల్యే ఆంజనేయుల విమర్శ

**వినుకొండ, మహానాడు:** జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక్క కొత్త బస్సు కూడా వినుకొండకు కేటాయించకపోవడం జగన్ డొక్కు పరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణం ఆర్టీసీ డిపోలో బుధవారం కొత్త బస్సు సర్వీసులు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, మాట్లాడారు. ఇప్పటి వరకు 13 కొత్త బస్సులు ప్రవేశపెట్టినట్టు తెలిపారు.

అయిదేళ్ళ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక బస్సు కూడా వినుకొండ కు రాలేదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు రెండు నెలల పరిపాలనలోనే వినుకొండకు 13వ బస్సులు కేటాయించడం ఎంతో అభినందనీయమన్నారు. వినుకొండ డిఎంగా కోటేశ్వర నాయక్ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని, గత ప్రభుత్వంలో ప్రయాణీకుల కొరకు మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపారని, జగన్మోహన్ రెడ్డి పాలనలో ఒక బస్సు కూడా కొత్త బస్సులు రాకపోవటానికి దురదృష్టకరమన్నారు. ఆర్టీసీ వారు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్ని రూట్ లకు కొత్త సర్వీస్ ఏర్పాటు చేయాలని, కొత్త సర్వీస్ల కోసం అవసరమైతే ఆర్టీసీ ఎండీని కూడా సంప్రదిస్తానని అన్నారు.



కార్యక్రమంలో పట్టణ సిఐ శోభన్ బాబు, వినుకొండ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన ఆయబ్ ఖాన్, పత్తి పూర్ణ చంద్రరావు, పల్ల మీసాల దాసయ్య, పీవీ సురేష్ బాబు, వంకాయలపాటి పేరయ్య, కాకాని వీరాంజనేయులు, చికెన్ బాబు, పుండ్లు నరసింహారావు పాల్గొన్నారు.


# చేనేత కళాకారులకు
# వివిధ పథకాలతో ప్రోత్సాహం

- కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు, మహానాడు:** చేనేత పరిశ్రమ అభివృద్ధికి, చేనేత కళాకారులకు అధిక ఆదాయం అందించి వారి జీవన ప్రమాణాల పెంపుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా రాయితీతో ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిస్తుందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు.

కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో బుధవారం 10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడారు. స్వాతంత్ర్య సంగ్రామంలో 1905 ఆగష్టు 7వ తేదీన జరిగిన విదేశీ వస్తువుల బహిష్కరణ ఉద్యమ స్ఫూర్తితో అదే రోజు జాతీయ చేనేత దినోత్సవం అధికారికంగా నిర్వహించటానికి 2015 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. జిల్లాలో మంగళగిరితో పాటు ఫిరంగిపురం, తెనాలి, పొన్నూరులలో చేనేత క్లస్టర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

చేనేత పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా స్మాల్ క్లస్టర్ల డెవల్మేంట్ ప్రోగ్రాంలో అన్ని రకాల వసతులతో హ్యాడ్లూమ్ క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఫిరంగిపురం, తెనాలి, పొన్నూరు ప్రాంతాల్లోను క్లస్టర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చేనేత కళాకారులు అన్ని విధాల ప్రోత్సహించటానికి అవసరమైన రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందన్నారు. వీవర్స్ సర్వీస్ సెంటరు ఉప సంచాలకులు అనిల్ సాహు మాట్లాడుతూ చేనేత పరిశ్రమను ప్రోత్సహించటానికి సొసైటీలకు, వ్యక్తిగతంగా బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తుందన్నారు. మార్కెటింగ్, ప్రొమోషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా వీవర్స్ సర్వీస్ సెంటరు ఆధ్వర్యంలో జరిగే ఎగ్జిబిషన్‌లలో చేనేత కళాకారులే నేరుగా తమ ఉత్పత్తులను అమ్ముకునే అవకాశం



కల్పిస్తున్నట్టు తెలిపారు.

జిల్లా చేనత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ 2015 ఆగష్టు 7 తేదిన ప్రారంభించారన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు వ్యక్తిగతంగా, సొసైటీలు దరఖాస్తుల అందిస్తే వాటిని జిల్లా కలెక్టర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లాలో రూ.1.7 కోట్లు చేనేత కళాకారులకు ముద్రా పథకం ద్వారా రుణాలు అందిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమ అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో న్యూఢిల్లీలో జరిగిన జాతీయ చేనేత దినోత్సం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారంను సభలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు, సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 08, ఆగస్టు 2024

## నన్ను మీలో ఓ సభ్యుడిగా
# ఆదరించడం ఆనందంగా ఉంది

- **విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి, మహానాడు:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులు అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు... మంగళగిరితో ముడిపడిన బంధం నన్ను చేనేత కుటుంబసభ్యుడిని చేసింది... చేనేత కళాకారుల కష్టాలు చూశాను. సమస్యలపై పూర్తి అవగాహన వచ్చింది. యువగళం పాదయాత్రలో చేనేత రంగం లక్షలాది మంది జీవనానికి ఉపయోగపడటమే కాదు.. మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించే ఓ కళ అని పూర్తిస్థాయి అవగాహన కలిగింది. చేనేతరంగానికి పూర్వవైభవం తీసుకొస్తామని పాదయాత్రలోనే మాటిచ్చాను. సమాంతరంగా మన మంగళగిరిలో చేనేతలకు చేయూతనందించే వివర్స్ శాల పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించి టాటా తనేరా సంస్థతో అనుసంధానం చేసాం.

పేద చేనేత కళాకారులకు మగ్గాలు, ఇతర సామగ్రి అందించాను. చేనేత రంగం, కార్మికుల సమస్యలన్నీ శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఓ ప్రణాళిక రూపొందిస్తోంది. మన మంగళగిరి-మన చేనేత అనే నినాదంతో దేశవ్యాప్తంగా మన చేనేత వస్త్రాలకు బ్రాండింగ్ కల్పిస్తున్నాం. ప్రధాని నరేంద్ర మోదీని మంగళగిరి చేనేత కళాకారులు నేసిన



శాలువాతో సత్కరించాను. నా తల్లి, నా భార్య మంగళగిరి చేనేత చీరలు ధరిస్తూ, మన చేనేత కళకు మరింత ప్రాచుర్యం కల్పిస్తున్నారు. చేనేతలకు చేయూతనందించడం మా ప్రభుత్వ ప్రాధాన్యాల్లో ఒకటి. చేనేత కళకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. నన్ను ఆదరించి, ఆశీర్వదించిన చేనేత కుటుంబసభ్యులందరికీ చేనేత దినోత్సవం సందర్భంగా మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మంత్రి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## విద్యలో ఏపీ మోడల్ రూపకల్పనకు
# చర్యలు చేపట్టండి!

- **పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**



**అమరావతి, మహానాడు:** పాఠశాల విద్యలో దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ఏపీ మోడల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఉండవల్లి నివాసంలో బుధవారం పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కేవలం పాఠ్యాంశాల్లో మాత్రమే కాకుండా స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్ లో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రులు, స్కూల్ కమిటీల భాగస్వామ్యంతో మోడల్ పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.

కెజిబివి స్కూళ్లలో టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, నూరుశాతం ఎకడమిక్ ప్రతిభ ఆధారంగా టీచర్లను ఎంపికచేయాలని ఆదేశించారు. ప్రతి తరగతికి కనీసం ఒకటీచర్ ఉండేలా టీచర్లను సర్దుబాటు చేయాలని సూచించారు. అతిత్వరలో స్కూల్ ఎక్రిడేషన్ ఫ్రేమ్ వర్క్ సిద్ధం చేయాలని, ఇందులో భాగంగా ప్రభుత్వస్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని కోరారు. ప్రతిస్టూడెంట్‌కి ఒక యూనిక్ ఐడి కోడ్ ఇవ్వాలని, దీని ద్వారా విద్యార్థులకు అకడమిక్ ట్రాక్ రికార్డును అధ్యయనం చేసి వారికి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

సెప్టెంబర్ అయిదోతేదీన గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వందమందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు పంపిణీచేసే ఆక్స్ ఫర్డ్ డిక్షనరీల్లో గతంలో దొర్లిన తప్పులపై సమీక్షించి సరిచేయాలని సూచించారు. ఎక్స్ పీరియన్స్ లెర్నింగ్ లో భాగంగా పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఎక్విప్ మెంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఆరు మైనర్ మీడియం విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంతోపాటు వారి మాతృభాష పై కూడా పట్టు సాధించేలా పాఠ్యాంశాల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ పరవళ్లను ఆసక్తిగా తిలకించిన సీఎం

**విజయవాడ, మహానాడు:** విజయవాడలో బుధవారం చేనేత దినోత్సవాన్ని ముగించుకుని ఉండవల్లి వెళ్తూ ప్రకాశం బ్యారేజీపై కాన్వాయ్ ఆపి కిందకు దిగి సీఎం చంద్రబాబు నాయుడు కృష్ణమ్మ పరవళ్లును ఆసక్తిగా తిలకించి పరవశించిపోయారు. వరద ప్రవాహాన్ని చూసేందుకు బ్యారేజీ వద్దకు వచ్చిన సందర్శకులను దగ్గరకు పిలిచి ముచ్చటించారు. కృష్ణమ్మకు జలకళ ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. నీటి ప్రవాహాన్ని చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలపై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.







## భూదాహంతోనే పాస్‌పుస్తకాలు,
# సర్వే రాళ్లపై జగన్ బొమ్మలు: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మహానాడు:** అంతులేని భూదాహంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకున్నారని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిచేస్తోందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్



ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాస్ పుస్తకాలు ఎవరి భూములు వారివే అన్న నమ్మకాన్ని కలిగిస్తాయని, ఆ దిశగా నిర్ణయం తీసుకున్న మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికలకు ముందుఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, తాజా నిర్ణయంతో ఇక ప్రజలంతా నిశ్చింతగా ఉండొచ్చన్నారు. అదే సమయంలో ఇచ్చిన మాట మేరకే స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడం కూడా ఎంతోమందికి మేలు చేయనుందన్నారు.

స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్‌ఆర్‌టీ సెంటర్, అడ్డరోడ్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాలను బుధవారం ఆయన పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల ఆకలి ఎలా తీర్చాలని చంద్రబాబు గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు పెడితే, వారి ఆస్తులు ఎలా దోచుకోవాలా అని దుర్బుద్ధితో జగన్ వ్యవహరించారని దుమ్మెత్తిపోశారు. అన్న కేంద్రాల మూతతో జగన్‌రెడ్డి పైశాచికత్వం ప్రజలకు ఐదేళ్లలో అర్థమైందన్నారు.

త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ ద్వారా చిలకలూరిపేట పట్టణంలో మూకుమ్మడిగా ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ఏ వార్డుకు ఆ వార్డులో రోడ్లపై ఆక్రమణలకు పాల్పడ్డారో వాటిని తొలగిస్తామన్నారు.

ఇప్పటికే ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ మొదలుపెట్టామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించుకోవాలని సూచించారు. లేకపోతే మున్సిపల్ సిబ్బందే వాటిని తొలగిస్తారన్నారు. ఈ 2, 3 రోజుల్లో అన్ని సచివాలయాల సిబ్బందికి కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏ వార్డుకు ఆ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఆక్రమణలను తొలగిస్తామని, 10 మందికి బాధ కలిగించవచ్చునేమోగానీ 90 శాతం మంది ప్రజలు సంతోషంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. ఆక్రమణల్లో ఉన్నవారు కూడా సహకరించాలని కోరారు.

## రైతు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని
# నీటిని లిఫ్ట్ చేయాలి

- **కాంగ్రెస్ సర్కారుకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హితవు**

**బాల్కొండ, మహానాడు:** ఎస్సారెస్పీ నుండి లక్ష్మీ కెనాల్ ద్వారా ముప్కాల్, మెండోర మండలాల రైతాంగం కోసం బుధవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సాగునీటిని విడుదల చేశారు. నీటి విడుదల అనంతరం తిరిగి వెళ్తున్న ఎమ్మెల్యే వేములకు తుంగతుర్తి రైతులు తారసపడ్డారు. తదేకంగా తన వాహనం వైపే చూస్తున్న వారిని చూసి తన వాహనాన్ని ఎమ్మెల్యే ఆపారు. మీరు వదిలిన నీళ్ళు మాకు వస్తాయా సార్ అని రైతులు అమాయకంగా అడిగాడు. ఆ రైతుల ప్రశ్నకు నివ్వెర పోయిన వేముల, ఇక్కడికి ఎందుకు వచ్చారంటూ వారితో ముచ్చటించి వివరాలు తెలుసుకున్నారు. తాము ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ బండరామారం గ్రామానికి చెందిన రైతులమని గతంలో మాకు నీళ్ళు వచ్చేవి ఇప్పుడు ఎందుకు రావడం లేదు. కాళేశ్వరం కూలిపోయిందని అంటున్నారు చూద్దామని సొంతంగా రెండు వాహనాలు తీసుకొని మేడిగడ్డ నుండి కన్నె పల్లి పంప్ హౌజ్,అన్నారం, సుందిళ్ళ, గాయత్రి పంప్ హౌజ్ ఇలా కింద నుండి గోదావరి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తూ బుధవారం ఎస్సారెస్పీ చేరుకున్నారు. ఇవాళ ఎస్సారెస్పీ నుండి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నీటిని విడుదల చేస్తారని పేపర్లో చూసి ఇక్కడకు వచ్చామని ఎమ్మెల్యే వేములకు రైతులు వివరించారు.

మేడిగడ్డ బాగానే ఉన్నది కిందకి నీళ్ళు వృథాగా పోతున్నాయి. వాటిని మాకు వదలచ్చు కదా అని రైతులు కోరారు. పంప్ హౌజ్ దగ్గర అడిగితే ఇసుక టెండర్ ఐపోయిన తర్వాత ఇక్కడ నీటిని లిఫ్ట్ చేస్తారని చెప్పారని అన్నారు. ఇసుక కోసమే నీళ్ళు ఇవ్వడం లేదు అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ఉన్నప్పుడు మాకు రెండు పంటలకు నీళ్ళు వచ్చేవి, బర్రె పాలు పిండుకున్నట్లె ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు..పంటలు ఎండి పోతున్నాయి అంటూ తమ ఆవేదన వెలిబుచ్చారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రెండు పంటలకు సాగునీటికి ఇబ్బంది లేదని, ఇప్పుడు పంటలు వేసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు చెప్పిన మాటలు విన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి చలించిపోయారు.



కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఫెయిల్ అయిందనే భ్రమలు కల్పించాలని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని ఎమ్మెల్యే వేముల మండిపడ్డారు. కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం కు ఏం కాలేదు. అన్ని బరాజ్ లు పంప్ హౌజ్ లు బాగానే ఉన్నాయని నీటిని లిఫ్ట్ చేసుకునే ఆస్కారం ఉన్న ఉద్దేశ పూర్వకంగానే కాంగ్రెస్ ప్రభుత్వం నీటిని లిఫ్ట్ చేయడం లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మేడిగడ్డ నుండి నీటిని లిఫ్ట్ చేసి అక్కడి నుండి అన్నారం, సుందిళ్ల తద్వారా మిడ్ మానేరు నింపి అక్కడి నుండి లోయర్ మానేరు నుండి కాకతీయ కెనాల్ ద్వారా ఫేజ్ 2 సూర్యాపేట, తుంగతుర్తి రైతులకు నీరు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ఎద్దు ఏడ్చిన ఎవుసం – రైతు ఏడ్చిన రాజ్యం" బాగు పడదని అని అన్నారు.

రైతులను రాజకీయ కోణంలో చూడకూడదని, కేసిఆర్ ను బద్నాం చేయాలనే స్వార్థ రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వం పై ఎమ్మెల్యే వేముల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా బేషజాలకు పోకుండా రైతు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని నీటిని లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బీపీ మండల్ ఆశయాల సాధన కోసం పోరాటం

- **బీపీ మండల్ డేలో బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్**

**రాజమండ్రి, మహానాడు:** బీపీ మండల్ ఆశయ సాధనకు బీసీ యువజన పార్టీ పోరాటం చేస్తుందని పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. మండల్ కమీషన్ సిఫార్సులు అమలు చేసి, పూర్తి స్థాయిలో కులగణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ద

కులగణన కోసం తమ పార్టీ అన్ని రకాలుగా పోరాటం చేస్తుందని చెప్పారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి "బీపీ మండల్ డే" రాజమండ్రి నగరంలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీపీ మండల్ విగ్రహావిష్కరణ చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధినేత మాట్లాడారు.

బీసీల అభ్యున్నతి కొరకు బిపి మండల్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. అయితే ఇప్పుడున్న ప్రభుత్వాలు ఆయన సిఫార్సులను తుంగలో తొక్కుతున్నాయని, ఒకటి రెండు మినహా ఆయన సిఫార్సులు ఏమి అమలు కావట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. దేశమంతటా కులగణన జరగాలని ప్రజలు కోరుకుంటున్నారని, ఆ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ నుండే మొదలు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేసారు. గత ముఖ్యమంత్రి జగన్ బీసీలను విస్మరించారని, బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి బీసీ డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి ఆచరణ దిశగా అడుగులు వేయాలని సూచించారు.

అలాగే జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాలను కలుపుకొని ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగిన అండగా నిలబడతామని అయన తెలిపారు. బీసీల అభ్యున్నతి, హక్కుల కొరకు పోరాటాలకు కూడా సిద్ధమని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు, బీసీవై పార్టీ నాయకులు, బీసీ మండల్ అభిమానులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 08, ఆగస్టు 2024







## ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో
# ముఖ్యమంత్రి రేవంత్ బృందం భేటీ

- తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు
- స్కిల్ డెవెలప్మెంట్, నెట్ జీరో, ఫ్యూచర్ సిటీ, సిటిజన్ హెల్త్ ప్రాజెక్టులపై ఆసక్తి

హైదరాబాద్, మహానాడు:

తెలంగాణ భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

వివిధ అంశాలపై దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ను రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ప్రధానంగా స్కిల్ డెవెలప్మెంట్, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, నెట్ జీరో సిటీ, ఆరోగ్య సంరక్షణ, డయాగ్నస్టిక్స్, హెల్త్ ప్రొఫైల్ రంగాల్లో భాగస్వామ్యానికి అవసరమైన సంప్రదింపులు



జరిగాయి.

ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ఉన్నతాధికారులు శేషాద్రి, విష్ణు వర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజల జీవన ప్రమాణాలు, పర్యావరణం, జీవనోపాధి, నైపుణ్యాల వృద్ధి, ఉద్యోగాలు, ఆర్థిక సుస్థిరత తో పాటు వివిధ అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల తమ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలన్నీఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తాము చేపట్టబోయే ప్రాజెక్టులన్నీ యుద్ధప్రాతిపదికన అమలు చేసి తీరుతామని ప్రకటించారు. అన్నింటిలోనూ అత్యంత పారదర్శకతను పాటిస్తామని స్పష్టం చేశారు.

ప్రాంతాల వారీగా చేపట్టే ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలు, వాటి అమలును వేగవంతం చేసేందుకు వివిధ విభాగాలకు చెందిన నిపుణుల బృందం ఏర్పాటు చేయాలనే ఆలోచనలను ప్రపంచబ్యాంకు బృందంతో పంచుకున్నారు.

తెలంగాణ రాష్ట్రంతో పాటు హైదరాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రి అనుసరిస్తున్న సమతుల్య దృక్పథం మంచి ఫలితాలను అందిస్తుందని ప్రపంచ బ్యాంకు బృందం ఆశాభావం వ్యక్తం చేసింది. గతంలో భారత్లో తమ భాగస్వామ్యంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులు సానుకూల ఫలితాలు అందించాయని గుర్తు చేసింది. చర్చల సందర్భంగా నెట్ జీరో సిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చూపిన చొరవపై ప్రపంచ బ్యాంకు బృందం మరింత ఆసక్తిని ప్రదర్శించింది.

ప్రజా పాలనతో పాటు రాష్ట్రంలో సమగ్ర సమతుల్య అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును చర్చల్లో పాలుపంచుకున్న ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరమేశ్వరన్ అయ్యర్ ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్రం ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ ద్రవ్యసంస్థలతో కలిసి పని చేయాలని నిశ్చయించటం ఇదే మొదటి సారి. తెలంగాణలో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, స్కిల్ యూనివర్సిటీ, సిటిజన్ హెల్త్కేర్, హైదరాబాద్ 4.0 ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలకమైన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న భవిష్యత్తు వ్యూహాలకు ప్రపంచ బ్యాంకు మద్దతు మరింత ఊతమివ్వనుంది.

# జగన్ అక్రమాస్తుల కేసు విచారించాల్సిందే

- సీబీఐ అఫిడవిట్లపై న్యాయమూర్తి షాక్
- కేసు ప్రారంభం కాకుండా ఇన్ని కేసులా?
- ఎందుకీ అనవసర కాలయాపన?
- డిశ్చార్జి పిటిషన్లు వేస్తున్నారన్న రఘురామరాజు న్యాయవాది
- సీబీఐ సుప్రీం మార్గదర్శకాలు పాటించాల్సిందే
- రఘురామరాజు పిటిషన్లో జగన్రెడ్డికి సుప్రీంకోర్టు ఝలక్



ఢిల్లీ,మహానాడు:

వైసీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని, సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా విచారణ పూర్తి కావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గుర్తుచేసింది. ఉండి ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది.

ఈ పిటిషన్పై రెండుసార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్లోని అంశాలు షాకింగ్గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నారు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా, ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు.

ఆరుగురు జడ్జిలు మారిపోయారు, రిటైర్ అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. కోర్టులో వచ్చిన ఆదేశాలు తప్పు అని, ఇంకో కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ఉత్తర్వులు తప్పు అంటూ చేస్తున్న వ్యవహారానికి ట్రయల్కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, సాధారణ కార్యకలాపాలకు ఇది అడ్డంకిగా మారుతోందని రఘురామ రాజు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని,ఎలాంటి అడ్డంకి తమకు రావడం లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు.

దీంతో ఇలాంటి కేసుల విచారణలో ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ జరుగుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. "ట్రయల్ కోర్టులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఏంటో తెలుసుకుంటాయి. సీబీఐకి కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని ఇప్పటికే చెప్పాం. నవంబర్ 11 నుంచి ప్రారంభం అయ్యే వారంలో లిస్ట్ చేయాలి" అని న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఆదేశించారు.

# జగన్ ప్రభుత్వంలో మున్సిపల్ సిబ్బందికి తీవ్ర అన్యాయం


- ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పథకాలను కట్ చేసిన వైనం
- లబోదిబోమంటూ గ్రీవెన్స్లో అర్జీలు ఇస్తున్న వైసీపీ బాధితులు

విజయవాడ, మహానాడు:

జగన్ ప్రభుత్వంలో మున్సిపల్ సిబ్బందికి తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు బాధితులు బోరుమన్నారు. తమకు న్యాయం చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీలు ఇచ్చారు. తాము విజయవాడ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో భాగమైన వెహికల్ డిపోలో సుమారుగా 27 ఏళ్ళుగా మెకానికులుగా, హెల్పర్లుగా, ఎలక్ట్రిషన్లుగా, వెల్డర్ లుగా ఇలా అన్ని విభాగాలలో ఎంతో శ్రద్ధగా మరమ్మతులు చేస్తూ మా విధులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

హెవీ వెహికిల్స్కు డ్రైవర్స్, క్లీనర్స్కు యూజీడి వర్కర్స్కు, పారిశుద్ధ్య స్లీపర్స్కు 2024 మార్చి ఒకటోతేదీ నుండి జీతాలు పెంచారని... మేము ఎంతో ప్రమాదకరమైనటువంటి వ్యర్థాల మధ్యలో అనేక వాహనాలకు మరమ్మతులు చేస్తున్నా మమ్మల్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న తమకు అన్ని ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం కట్ చేసిందని బోరుమన్నారు. దయ ఉంచి ప్రభుత్వ పథకాలు అందించి తమను కూడా క్లీన్ ఎన్విరాన్మెంట్ లో కలిపి జీతాలు పెంచాలని కోరారు. ఈ మేరకు పలువురు బాధితులు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మాజీ మంత్రి కెఎస్ జవహర్, టీడీపీ నాయకుడు శివప్రసాద్ల ముందు విన్నవించారు.

అక్రమ కేసులు, భూ కబ్జాలు, ఫించన్ తొలగింపు సమస్యలు, కొత్త పింఛన్ లు, ఆర్థిక సాయం, సీఎం ఆర్ ఎఫ్, మున్సిపల్ అద్దెషాపుల సమస్యలు, భూ ఆన్ లైన్ సమస్యలు, గత ప్రభుత్వంలో నిర్మించిన భవనాలకు రాని బిల్లులు, అక్రమ



ఎస్సీ ఎస్టీ కేసులు, నామినేటెడ్ పదవులు ఇలా వందల ఫిర్యాదుతో నేడు గ్రీవెన్స్కు అర్జీదారులు తరలి వచ్చారు. తమ సమస్యను విన్నవిస్తూ... న్యాయం చేయాలంటూ కోరారు. ఆయా సమస్యలను విన్న నేతలు సంబంధిత అధికారులకు వెను వెంటనే ఫోన్లు చేసి పారదర్శకంగా ఉన్న ఇష్యూలను వెంటనే క్లియర్ చేయాలంటూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఎడ్యూకేషన్, హెూంశాఖ ఇలా సంబంధి శాఖలకు అర్జీలను పంపి పరిష్కరించాలని ఆదేశించారు.

- పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి అనుచరుల భూ బాధితులు రోజుకొకరు బయటకు వస్తున్నారు. నేడు రాయవారిపల్లి గ్రామానికి చెందిన నరసింహలనాయుడు కుమారుడు హరీష్ అనే వ్యక్తి మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి అనచరుడు మోహన్ రెడ్డి సాగునీటి కాలువను పూర్తిగా పూడ్చి రోడ్డు వేయడంతో చెరువులోకి పోవాల్సిన వర్షం నీరు తన పొలంపై పారుతొందని దాంతోగత ఐదేళ్లుగా తాను పూర్తిగా పంటను నష్టపోవాల్సి వచ్చిందని వాపోయాడు.
- గత ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా పనిచేయలేదని... తనను అక్రమంగా ఏసీబీ ట్రాప్ లో ఇరికించి సర్వీసు నుండి తొలగించారని... దాంతో తన భార్యకు మతిస్థిమితం సక్రమంగా లేదని.. తన తల్లి క్యాన్సర్ తో బాధపడుతొందని.. తన బిడ్డకు కూడా ఆరోగ్యం సరిగ్గా లేదని. తనకు న్యాయం చేయాలంటూ తన కుటుంబాన్ని ఆదుకోవాలంటూ సెర్ప్ డిపార్ట్ మెంట్ కు చెందిన తిప్పాన గోవిందరావు తెలిపారు.
- గత ప్రభుత్వంలో ఎలిమెంటరీ స్కూల్లో చదువుతున్న 1 నుండి 5 తరగతి పిల్లలను 3వ తరగతి నుండి హైస్కూలుకు మార్చారని దానివలన స్కూలు బిల్డింగ్ లు నిరుపయోగంగా మారాయని పిల్లలు పల్లెల్లో, పట్టణాల్లో సుమారు 1 నుండి 2 కిలోమీటర్లు జాతీయ రహదారులపై నడిచి వెళ్లవలసిన పరిస్థి కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కావున వైసీపీ తెచ్చిన విద్యావిధానాన్ని రద్దు చేసి 2014 లో టీడీపీ ప్రభుత్వంలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ విద్యా విదానంను అమలు చేయాలని టీఎన్ టీయూసీ రాష్ట్ర కార్యదర్శి దర్శనపు స్వతంత్ర కుమార్ కోరారు.
- కడప జిల్లా మైలవరం నవాబు పేట గ్రామానికి 2008 లో దాల్మీయా సిమెట్ ఫ్యాక్టరీ వచ్చిందని ఆ ఫ్యాక్టరీ సున్నపురాయి కొరకు 2,300 ఎకరాల భూమిని సర్వే చేసి 2000 వేల ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని.. మిగిలిన 300 ఎకరాల భూమి కోనుగోలు చేయకపోవడంతో తాము నష్టపోతున్నామంటూ ఆ భూ బాధితులు వాపోయారు. గత 14 సంవత్సరాల నుండి ఫ్యాక్టరీ నుండి వచ్చే డస్ట్ తో ఆ 300 ఎకరాల్లో పంటలు పండటంలేదని నవాబు పేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.
- వైసీపీ ప్రభుత్వం వచ్చాక తాము టీడీపీ అని దివ్యాంగుడైన తన కొడుకు పింఛన్ తొలగించారని తన కొడుక్కు వైసీపీ హయాంలో తొలగించిన పింఛన్ ను పునరుద్ధరించాలని కర్నూలు జిల్లా బేతం చెర్ల కొలుముల పల్లె గ్రామానికి చెందిన ఎన్. సులోచన దేవి కోరారు.
- తమ యందు దయ ఉంచి మాయొక్క సర్వీను దృష్టిలో పెట్టుకుని గతంలో ఇచ్చిన జీవో ఎంఎస్ నెం. 8 తేదీ 16.03.2024 ప్రకారం పేర్కొనబడిన బోధనేతర కాంట్రాక్టు సిబ్బందిని క్రమబద్ధీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వంలో నాయకులు అధికారుల సహకారంతో పబ్లిక్ ఓపెన్ ప్లేస్నందు అక్రమ నిర్మాణాలు చేపట్టారని... ఫ్లాట్ల మధ్య పబ్లిక్ ఓపెన్ స్పేస్ నందు ఏవిధమైన కట్టడాలు కట్టకూడదని హైకోర్టు నిబంధనలు ఉన్నా



పట్టించుకోలేదని.. కావున ఆ అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని కొవ్వూరు మండలం నందమూరు గ్రామం పశివేదలకు చెందిన ఈ. గీతతో పాటు పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని వెంటనే మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్లు చేసి ఆదేశించారు

- మాజీ పారా మిలిటరీ సంక్షేమం సంఘం (సీఏపీఎఫ్ కేంద్ర హెూం శాఖ సాయుధ బలగాలు) సభ్యులు విజ్ఞప్తి చేస్తూ... తాము మిల్టరీ ఉద్యోగులతో సమానంగా పని చేసినా.. ఆర్మీ ఉద్యోగులకు రిటైర్మెంట్ తరువాత కల్పించే బెన్ఫిట్స్ తమకు కల్పించడంలేదని దయ చేసి రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు.
  సీఎం చంద్రబాబు తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు.
- కర్నూలు జిల్లా కల్లూరు మండలం పంచలింగా గ్రామానికి చెందిన అనుగొండ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ... తమ కాలనీలో 20 కుటుంబాలకు మూడు సంవత్సరాలుగా కరెంట్ సదుపాయం లేక చీకట్లలో మగ్గుతున్నామని... కరెంట్ స్తంభాలు వేసినా కరెంట్ లైన్ లాగకపోవడంతో కరెంట్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నాడు. దయ చేసి విద్యుత్ సమస్యను పరిష్కరించి తమ ఇళ్లలో చీకట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశాడు.
- ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు ఇప్పటివరకు లిమిటెడ్ రిక్రూట్మెంట్ పెట్టలేదని.. ఇప్పుడు లిమిటెడ్ రిక్రూట్ మెంట్ పెట్టడం వలన డీఎస్సీ 2018 లో క్వాలిఫైడ్ అయిన మెరిట్ అభ్యర్థులైన తమకు అన్యాయం జరుగుతుందని గ్రీవెన్స్ లో వారు వాపోయారు. తమకు న్యాయం చేయాలని కోరారు.
- నిడదవోలు మున్సిపాలిటీలో ఇండస్ట్రీయల్ జోన్ నుండి రెసిడెన్సియల్ జోన్కు మార్చమని అర్జీ పెట్టుకుని కన్వర్షన్ ఛార్జెస్ రూ.3,21,400 కట్టినా గత ప్రభుత్వంలో ఎటువంటి పర్మిషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని మరిడి అరుణ వాపోయారు..
  తమ సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.
- పసుపులేటి కనకదుర్గ, పసుపులేటి అనంతలక్ష్మీలు వాపోతు తమకు ఉద్యోగం ఇప్పిస్తామని తమ దగ్గర రూ. 7 లక్షలుడబ్బులు తీసుకుని హెల్త్ డిపార్ట్ మెంట్ కు చెందిన బి. నాగేశ్వరరావు (జంగారెడ్డిగూడెం), ఏ అశోక్, బీ.రాంగోపాల్లు మోసం చేశారని నేడు గ్రీవెన్స్లో వినతిని అందించింది.
  తమను మోసం చేసిన వారిని శిక్షించి డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.
- ప్రజా ఆరోగ్యం పరిరక్షణ కోసం గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీలేరు విద్యుత్ కాంప్లెక్స్ (ఏపీజీఈఎన్సీవో), డొంకరాయి, మోతుగూడెం గ్రామాలలో ప్రవేశ పెట్టిన రక్షిత మంచినీటి పథకాలను వైసీపీ నేతలు స్వలాభం కోసం 2021లో తీయించారని. ప్రజా ఆరోగ్యం కోసం పెట్టిన వాటిని.. సీజనల్ వ్యాదులు సోకి అవస్థలు పడకుండా ఏర్పాటు చేసిన వాటని మళ్లీ ఏర్పాటు చేయాలని అర్జీదారులు విన్నవించారు.
- తాను నీట్ పరీక్షకు దరకాస్తు చేసుకున్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ బదులుగా అరుణాచల ప్రదేశ్ అని పొరపాటున పడిందని కావున నీట్ పరీక్ష రిజల్ట్లో ఏపీ స్టేట్ ర్యాంక్లో తన పేరు చూపించడంలేదని దయ ఉంచి తనకు స్టేట్ ర్యాంక్లలో తన పేరు వచ్చేటట్టు చూడాలని నెల్లూరుకు చెందిన ఎండ్లూరి అభిజ్ఞ శ్రీహర్షిణి విజ్ఞప్తి చేసింది.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 08, ఆగస్టు 2024

## ఉపకులాల మధ్య సమానత్వం తీసుకురావాలి

- కమిటీ వేసుకొని అది ఇచ్చే రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిప్రజెంటిషన్ ఇస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణకు సానుకూలంగా ఉన్నారు
- మాదిగ ఉపకులాల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్,మహానాడు:

ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల ను రాష్ట్రాలు వర్గీకరించు కోవచ్చు అనే తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మాదిగ ఉపకులాల సమావేశం ఈ రోజు ప్లాజా హోటల్లో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మంత్రివర్యులు దామోదర రాజ నరసింహా ఎమ్మెల్యేలు అద్లూరి లక్ష్మీనారాయణ, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల శామ్యూల్, వేముల వీరేశం, కాలే యాదయ్య, ప్రొ.జి. మల్లేశం, లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులాలకు విద్య ఉద్యోగాల్లో వారి జనాభా ప్రకారం సమాన అవకాశాలు రావాలనారు. కులాలు ఉపకులలు అని కాకుండా సమానత్వం అనేది సాధించాలన్నారు. సుప్రీంకోర్టు కోర్టు వర్గీకరణ విషయంలో రాష్ట్రాలు అమలు చేసుకోవచ్చని స్వాతంత్ర్య ఇచ్చింది తప్ప అమలు చేయాలని ఆదేశించలేదు. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఇద్దరు ముగ్గురు లాయర్లు, ప్రజాప్రతినిధులు సంఘాల నాయకులు, ప్రొఫెసర్లతో ఒక కమిటీ వేసుకొని ముందుకులోవాలన్నారు.

అంతేకాకుండా గతంలో జరిగిన వర్గీకరణ ఇప్పుడున్న తెలంగాణ కు వారిస్తుందా లేదా అని ఆలోచించాలన్నారు. కుల గణన చేయడం జాతికి నాయకత్వం వహిస్తున్న వారితో కమిటీ వేసుకొని మేదోమదనం చేసిన తరువుత వచ్చిన సారాంశాన్ని ముఖ్యమంత్రికి రిప్రజెంటిషన్ ఇవ్వాలన్నారు. అన్ని కులాల సామాజిక,ఆర్థిక , స్థితిగతులను తెలుసుకోవాలన్నారు.

ముఖ్యమంత్రి వర్గీకరణ విషయంలో సానుములంగా ఉన్నారు. విద్య, ఉద్యోగాల ద్వారా కేవలం 15 శాతం మందికే అవకాశాలు దక్కుతాయని మరి మిగతా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వమే యాభై శాతం సబ్సిడీలతో లోన్లు కూడా ఇచ్చేవిధంగా చూస్తామన్నారు. ప్రతి మనిషి సిద్ధాంత పరులం కావాలి సంస్కారవతులం అవ్వాలి అప్పుడే జాతి బాగు పడుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో మెడి పాపయ్య మాదిగ, కొంద్రు మల్లయ్య, తురుపాటి హన్మంతు, చంద్ర మౌళి, కార్న్ కంటి రాములమ్మ, రోహిదాస్ వాగజేమేరే, ఓయూ నుండి కూడా పలువురు పాల్గొన్నారు. వేల్పుల సంజయ్, కొత్తపల్లి తిరుపతి, పులిగంటి వేణుగోపాల్, పెంట కృష, చేరుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఆరోగ్య శాఖ మరింత బలోపేతానికి

## సలహాలు, సూచనలు ఇవ్వండి..

- మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి, మహానాడు:

ఏపీ సచివాలయంలో 2014–19లో పనిచేసిన అధికారులు, ప్రస్తుతం పనిచేస్తున్న శాఖాధికారులతో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళ వారం సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖను మరింత బలోపేతం చేసేందుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి కోరారు. అధికారులందరూ పూర్తి స్థాయిలో పారదర్శకంగా పని చేయాలన్నారు. మరింత మెరుగైన సేవల్ని అందించేందుకు కృషి చేయాలన్నారు. పని నిర్వహణలో ఎలాంటి రాజకీయ ఒత్తిడు లకూ తలొగ్గద్దన్నారు. ప్రజలకు పూర్తి స్థాయిలో సేవలందిం చడమే ప్రధానమన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేయాలన్నారు.

2014–19లో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల్ని అధి కారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. వైద్య ఆరోగ్య శాఖను ప్రజలకు చేరువ చేసేందుకు అన్ని విధాలా సంసిద్ధంగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల అభీష్టానికనుగుణంగా పనిచేయాలని నిర్ణయించుకున్నందున ఆ దిశగా అధికారులు అడుగులు వేయాలన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలన్న దృక్పథంతో ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా చిస్తోందన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యతల్ని గుర్తెరిగి పనిచేస్తే ప్రజల మన్ననల్ని పొందొచ్చన్నారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల, కమీషనర్ సి.హరికిరణ్, ఏపీఎంఎస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్, ఎన్టీఆర్ వైద్య సేవ సిఇఓ డాక్టర్ జి.లక్ష్మీషా, సెకండరీ హెల్త్ డైరెక్టర్, ఏపీ శాక్స్ పీడీ అట్టాడ సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బీవీ రావు, డీడీలు అప్పారావు, గణపతిరావు, రాజశేఖర్ రెడ్డి, ప్రకాశరావు, సెకండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కంపెనీలు గ్రామాలకు తరలండి

- ఒక్కో కార్పొరేట్ కంపెనీ.. ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకోవాలి
- వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం సి.ఎస్.ఆర్ నిధులు వెచ్చించండి
- కార్పొరేట్ కంపెనీలను కోరిన మంత్రి సీతక్క
- సంసిద్ధత వ్యక్తం చేసిన దిగ్గజ ఐటీ కంపెనీలు



హైదరాబాద్,మహానాడు:

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.

చివరివరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్య తగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ..ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని సూచించారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో మంత్రి సీతక్క, serp ceo దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్ లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్లు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందు తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమా లను నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. విద్య, వైద్యం,ఉపాధి, పారిశుధ్య నిర్వహణ, మంచినీరు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో చేయూతనిచ్చేలా కంపెనీలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సహాయం చేస్తే గుండెల్లో పెట్టి చూసుకుంటారని పేర్కొన్నారు. ప్రజాసేవలో సంతృప్తి పొందిన వారే అసలైన శ్రీమంతులని తెలిపారు.

ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజక వర్గాల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చించేందుకు, అభివృద్ధి కార్య క్రమాల్లో పాలుపంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.

## తమిళనాడులో మాదిరి రూల్స్ ఫ్రేమ్స్ చేయండి

- తెలంగాణకు కూడా సొంత రూల్స్ కావాలి
- ఎంబీబీఎస్ సీట్ల జీవోపై మాజీ మంత్రి హరీష్



హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం గుడ్డెద్దు చేనులో పడ్డట్టు ఉంది. ఏ అంశంపైనా స్పష్టత లేదు. విద్యార్థుల భవిష్యత్తుపై ఆలోచన లేదు. ఎంబీబీఎస్ అడ్మిషన్లకు వైద్యవిద్యా శాఖ ఇచ్చిన జీవోతో, తెలంగాణ బిడ్డలు తెలంగాణకు స్థానికేతరులుగా మారే ప్రమాదముంది. నీళ్లు, నియామకాలు, నిధుల ఆకాంక్ష లను కేసీఆర్ నెరవేర్చారు. నీళ్లు, ఉద్యోగాలు దక్కాయి. తెలంగాణ రాకముందు 40 శాతం ఉద్యోగాలు స్థానికేతరులకు దక్కేవి. కేసీఆర్ 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా జీవో 124 తీసుకొచ్చారు.

విద్య అడ్మిషన్లను ఉమ్మడి రాష్ట్రంలోని పాత పద్ధతి కింద 15 శాతం ఓపెన్ కాంపిటీషీన్ మరో పదేళ్లపాటు ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. 1979లో జీవో 644లో విద్యా ప్రవేశాల్లో స్థానికతను ఆంధ్రా, తెలంగాణ, రాయలసీమకు నిర్ణయించారు. ఆ ప్రాంతాల్లో నాన్ లోకల్ విద్యార్థులకు అవకాశం ఉండదు.

2014లో రాష్ట్ర విభజన తర్వాత రెసిడెన్షియల్ ఆర్డర్ ఆధారంగా జీవో నంబర్ 114 ప్రకారం. పాత నిబంధనను పదేళ్లపాటు కొనసాగించాలని అందులో ఉంది. కేసీఆర్ ప్రభుత్వం లో 2,850 సీట్లను ఎంబీబీఎస్ సీట్లను 9 వేలకు పెంచింది. తెలంగాణ వచ్చేనాటికి ఉన్న కాలేజీల్లో మాత్రమే 15 ఓపెన్ కాంపిటీషన్ కోటా అమలు చేశాం.

రాష్ట్రం వచ్చాక ఏర్పాటు చేసిన కాలేజీల్లో వంద శాతం సీట్లు తెలంగాణకే ఇచ్చాం. దీంతో 520 సీట్లు అదనంగా మనకు వచ్చాయి. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో బీ కేటగిరీలో లోకల్ స్టూడెంట్లకే ఇవ్వాలని జీవో తెచ్చాం. దీంతో 24 కాలే జీల్లో తెలంగాణ పిల్లలకు 1071 సీట్లు వచ్చాయి. తెలంగాణ పిల్లలు డాక్టర్ల కావాలనే తపనతో ఈ పనిచేశాం.

విభజనచట్టంలో పాతనిబంధన కొనసాగింపుకు 2024తో కాలం చెల్లిపోయింది. మన పిల్లలకు అడ్మిషన్ల కోసం స్థాని కతను నిర్ధారించుకోడానికి కొత్త సమగ్ర విధానం రూపొం దించుకోవాలి. ఇంటర్‌కు ముందు విద్యాసంవత్సం నుంచి వెనక్కి నాలుగేళ్లు ఎక్కడ చదివితే అక్కడికి లోకల్ అని కొత్త జీవోలో చెప్పారు.

గత ఏడేళ్లలో కనీసం నాలుగేళ్లు అని పాత నిబంధన చెప్తోంది. ఈ ప్రభుత్వం ఏడేళ్లు తీసేసి నాలుగేళ్లు అంటోంది. ఈ ప్రకారం తెలంగాణ విద్యార్థులు ఇంటర్ రెండేళ్లు వేరే రాష్ట్రంలో చదివితే, లాంగ్ టర్మ్ కోచింగ్‌కు వెళ్తే నాన్ లోకల్ అయిపోరా? మన తెలంగాణ బిడ్డలు వేరే దేశాల్లో, రాష్ట్రాల్లో ఎంబీ బీఎస్ చదువుతున్నారు. ఈ నిబంధన ప్రకారం వాళ్లు పీజీ సీట్లకు నాన్ లోకల్ అయిపోరా?

తమిళనాడులో మాదిరి రూల్స్ ఫ్రేమ్స్ చేయండి. అక్కడ ఎంబీబీఎస్ సీటు రావాలంటే ఆరు నుంచి పదివరకు అక్కడ చదువుకుని, తల్లిదండ్రులు స్థిర నివాసం కలిగి ఉండాలి. కర్నాటక, కేరళలకు వాటి నిబంధనలు ఉన్నాయి.

తెలంగాణకు కూడా సొంత రూల్స్ కావాలి. చీఫ్ సెక్రటరీ, ఇతర ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేసి విధానం రూపొం దిస్తే అన్ని విద్యాసంస్థలకు మార్గదర్శకత్వం అవుతుంది. హైద రాబాద్ ఉమ్మడి రాజధానిగా పదేళ్ల పాటు ఉన్నందువల్ల పార్లమెంటు చట్టంప్రకారం మేము పాత పద్ధతి కొనసాగించాం

పదేళ్ల కాలం ముగిసినా రాష్ట్ర ప్రభుత్వం పాత పద్ధతినే కొనసాగించడం ఏమిటి ? రాష్ట్రపతి పాత ఉత్తర్వులోని మొదటి పారాగ్రాఫ్ ను యథాతథంగా పెట్టారు .మిగతా పారాగ్రాఫ్ లు వదిలిపెట్టారు. మా చేతుల్లో ఉన్నది కనుక అపుడు ఉద్యోగాల్లో 95 శాతం స్థానికులకే అనే నిబంధన తెచ్చాము

ఇపుడు అడ్మిషన్లలో 95 శాతం స్థానికులకే ఇచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వం ఆ విషయం పై ద్రుష్టి సారించలేదు వెంటనే జీవో 33 లో సవరణలు తేవాలి.


ఈ అంశంపై అఖిలపక్షాన్ని పిలిస్తే సూచనలు ఇస్తాం. కాంగ్రెస్‌పాలన గాలిలో దీపంలా ఉంది. వైద్య విద్య శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ప్రభుత్వం ఇప్పటికైనా కమిటీ వేయాలి. జీవోకు సవరణ చేయాలని కోరుతున్నాం.

## పదేళ్ల తర్వాత మళ్లీ ఆ అదృష్టం

- కొండపై విష్ణు పుష్కరిణిలో సంకల్ప స్నానాలు చేసే అవకాశం

యాదగిరిగుట్ట,మహానాడు:

యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు పదేళ్ల తర్వాత మళ్లీ.. కొండపైన ఉన్న విష్ణు పుష్కరిణిలో సంకల్ప స్నానాలు చేసే అవకాశం కల్పించనున్నారు. ఇందుకోసం విష్ణు పుష్క రిణిని శుభ్రం చేసి.. స్నానాలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 11వ తేదీ స్వాతినక్షత్రం రోజున ఉదయం 9.30 గంటలకు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు.. ఆలయ ఈవో భాస్కరరావు విష్ణు పుష్కరిణిని అధికారులతో కలిసి పరిశీలించారు. అయితే పదేళ్ల కిందట..



యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తులు కొండపై గల పుష్కరిణిలోనే స్నానాలు ఆచరించి.. దర్శనాలు చేసుకునేవారు.

## హుండీలో కానుకలు వైసీపీ నాయకులు దోచుకున్నారు

- లక్ష ఇస్తే ... లక్షకు లక్ష ఇస్తా అనిద హొంగార్డు ఘరానా మోసం
- ప్రభుత్వ వసతి గృహాల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- వానలోనూ జనసేన కేంద్ర కార్యాలయానికి వినతుల హోరు
- బుధవారం ప్రజలకు అందుబాటులో ఉండి, వారి వెతలను విన్న అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



మంగళగిరి,మహానాడు:

జనసేన కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించే కార్యక్రమానికి బుధవారం ఉదయం నుంచీ వాన కురుస్తున్నప్పటికీ అర్జీలు వెల్లువెత్తాయి. అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణని కలిసి తమ సమస్యలు తెలియ చేశారు. ప్రతీ ఒక్కరి అర్జీని పరిశీలించారు. పలు విజ్ఞప్తులపై అక్కడికక్కడే ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారు.

### బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి

- తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన మట్టా శ్రీను అనే దివ్యాంగుడు తన వద్ద ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి అందాల్సిన లబ్ధి అందడం లేదని కన్నీరు పెట్టుకున్నాడు. వెంటనే స్పందించిన కొణతాల రామకృష్ణ ... తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్‌తో, తహశీల్దార్‌తో మాట్లాడి ఆధార్ కార్డు, ఇతర సర్టిఫికెట్లు వచ్చేలా ఏర్పాట్లు చేశారు.
- వేటపాలెం పోలీస్ స్టేషన్ లో హోం గార్డుగా పని చేస్తున్న ఏడుకొండలు అనే వ్యక్తి లక్ష రూపాయలు ఇస్తే 15 రోజుల్లోనే లక్షకు లక్ష ఇస్తానని నమ్మబలికి ప్రజల నుంచి దాదాపు రూ.3.80 కోట్లు దోచుకున్నాడని గుంటూరు జిల్లా చిన్నగంజాంకు చెందిన డి.నాగవర్ధన అనే మహిళ ఫిర్యాదు చేశారు. ఆయన చెప్పిన మాటలు నమ్మి ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టి మరీ డబ్బులు ఇచ్చామని... ఇప్పుడు రెండేళ్లు నుంచి మా డబ్బుల కోసం కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని కన్నీరు పెట్టుకున్నారు.
- కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కోటనందూరు గ్రామంలో కొలువైన శ్రీ సర్వ మంగళాంబ భోగ లింగే శ్వర స్వామి శ్రీసీతారామ దేవస్థానాలకు చెందిన 9.2 ఎకరాల భూమిని వైసీపీ నాయకులు ఆక్రమించి గత మూడేళ్లుగా ఫలసాయం పొందుతున్నారని, రెండు గుళ్ళలో రెండు హుండీలు పెట్టి కానుకలు సైతం దోచుకుంటున్నారని ఆలయ అర్చకులు కొత్తలంక పేరయ్య శాస్త్రి ఫిర్యాదు చేశారు. భూమిని వారి చెర నుంచి విడిపించాలని కోరారు.
- కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గంఉంగుటూరు మండలం ముక్కపాడు గ్రామ పంచాయతీ పరిధిలో పంచాయతీకి చెందిన పోరంబోకు భూమిని చిట్టూరి చలపతిరావు అనే వైసీపీ నాయకుడు ఆక్రమించి షాపులు నిర్మించాడని, ఆ షాపుల కోసం చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించుకున్నాడని ఆర్. బాలకృష్ణ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు.కొణతాల రామకృష్ణ తహ శీల్దార్‌కు ఫోన్‌చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.
- ప్రభుత్వ వసతి గృహాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పిం చాలని, వారాంతపు సెలవులు, మెడికల్ సెలవులు అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సంక్షేమ శాఖ వసతి గృహముల రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు.
- కాణిపాకం మండలం అగరంపల్లి జిల్లా పరిషత్ హైస్కూ లుకు చెందిన 7 సెంట్ల భూమిని వైసీపీ నాయ కుడు ఏ.మోహన్‌రెడ్డి కబ్జా చేసి అందులో ఇళ్లు నిర్మాణం మొదలు పెట్టాడని ఆర్. రాజకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చెప్పారు. దీనిపై స్పందించిన కొణతాల రామకృష్ణ చిత్తూరు జాయింట్ కలెక్టర్ గారితో ఫోన్‌లో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు.
- ఉపాధి నిమిత్తం వలస పోతే మా భూమిని చుట్టు పక్కల రైతులు కబ్జా చేశారని, సర్వే చేసి మా భూమిని మాకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని అనకాపల్లి నియోజకవర్గం బుచ్చయ్య పేట మండలం ఆర్.భీమవరం గ్రామానికి చెందిన ముత్యాలమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేయించి తమ భూమి తమకు అప్పగించాలని కోరింది. దీనిపై స్పందించి స్థానిక డిప్యూటీ తాహశీల్దార్ తో మాట్లాడి తక్షణమే సర్వే చేయించి ఆమెకు న్యాయం చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద పూడి విజయ్ కుమార్, వికృతి శ్రీనివాస్, వబ్బిన సత్య నారాయణ, చోడిశెట్టి చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ శాసనమండలి బిజెపి పక్ష నేత శ్రీ ఎన్. రామచందర్ రావు



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 08, ఆగస్టు 2024




### సాంస్కృతిక వారసత్వానికి
## సజీవ సాక్ష్యం... చేనేత

- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ట్వీట్

విజయవాడ, మహానాడు:
నాకు ఇటీవల ఢిల్లీలోని ఒక ఖాదీ దుకాణాన్ని సందర్శించే అవకాశం లభించింది. ఇది నైపుణ్యం కలిగిన కళాకారులు, చేనేత కార్మికులకు నిజంగా గొప్ప రోజు.. అంతేకాదు, జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణం. మన సాంస్కృతిక వారసత్వం, సజీవ సంప్రదాయాల పట్ల గౌరవం చూపడం కొనసాగిద్దాం. స్థానిక హస్తకళకు మద్దతు ఇవ్వడానికి మేము అంకితభావంతో ఉన్నాం.


## ఎస్‌బీఐ ఛైర్మన్‌గా చల్లా నియామకానికి ఏసీసీ ఆమోదం

విజయవాడ, మహానాడు:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసులు శెట్టి నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ (ఏసీసీ) ఆమోదం తెలిపింది. మూడేళ్ళ పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ నెల 28న రిటైర్ కానున్న దినేశ్ కుమార్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. చల్లా స్వస్థలం జోగులాంబ గద్వాల జిల్లాలోని పెద్ద పోతులపాడు గ్రామం.



## జగన్ ఆఫీసు విజయవాడకు తరలింపు

విజయవాడ,మహానాడు:
తాడేపల్లిలోని జగన్ కేంద్ర పార్టీ కార్యాలయాన్ని విజయవాడకు మార్చారు. కొత్తగా ఏర్పాటు చేసిన మీడియా గదులు, కాన్ఫరెన్సు హాల్ లను మంగళవారం



లేల్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ, మందపాటి శేషగిరిరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్నటువంటి కార్యాలయాన్ని విజయవాడకు మార్చడం జరిగిందన్నారు. ఈనెల పది నుంచి జగన్ ఇక్కడి నుంచి కార్యకలాపాలు చేయనున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఇలా చేశామన్నారు.



## రోడ్లకు శంకుస్థాపన

అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామంలో 30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్ల పనులకు బుధవారం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు.
- అచ్చంపేట, మహానాడు

## బ్లీచింగ్ పౌడర్ ఎక్కడుంది? ఆయిల్ బాల్స్ ఎక్కడ?

- గ్రామ పంచాయతీలకు నయా పైసా ఇవ్వలేదు.
- స్వచ్ఛదనం..పచ్చదనంపై మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్,మహానాడు:
రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో ఆగస్ట్ 5 నుంచి 9వరకు ప్రోగ్రామ్ తీసుకుంది. గతంలో మేము పారిశుద్ధ్య వారోత్సవాలు చేసేవాళ్లం. వర్షాలు రాకముందే గ్రామాల్లో శుభ్రతకు చర్యలు తీసుకున్నాం. ఈ ప్రభుత్వం ఆ పథకం పేరు మార్చింది. కానీ గ్రామ పంచాయతీలకు నయా పైసా ఇవ్వలేదు.

మొదటిరోజు సమస్యలను గుర్తించాలన్నారు. రెండో రోజు ఒహెచ్‌ఆర్‌ఎస్ క్లీనింగ్, తాగునీటి పైపుల బాగు చేయాలని. కానీ బ్లీచింగ్ పౌడర్ ఎక్కడుంది? ఆయిల్ బాల్స్ ఎక్కడ? సర్పంచులు సొంత డబ్బులు ఖర్చు పెట్టారు. సెక్రటరీలు లక్ష వరకు సొంత డబ్బు ఖర్చుపెట్టారు.



కొందరుబదిలీ అయ్యారు. పెట్టిన పైసలు వస్తయో లేవో తెలీదు. గ్రామాలు నిర్వీర్యం అయిపోయాయి.

స్వచ్ఛదనం కావాలంటే ట్రాక్టర్లకు డీజిల్ లేదు. కరెంట్ బుగ్గలకు డబ్బులు లేవు. కూలీలకు డబ్బుల్లేవు. మొక్కుబడిగా చేయడం తప్ప ఏమీ లేదు. నిధులు లేవు, ప్రణాళిక లేవు.మీ ప్రభుత్వం వచ్చి 8 నెలలైనా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు.

గ్రామాలు చెత్తకుప్పలుగా మారాయి. డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలాయి. దవాఖానాల్లో మందులులేవు. మంచాలు లేవు.పచ్చదనం, పరిశుభ్రత లోపించడంతో ఈ పరిస్థితి తలెత్తింది.గత పదేళ్లలో హరితహారం మూడు నాలుగు నెలలు పండగలా సాగేది. నేడు ఈ కార్యక్రమం మొక్కుబడి మాత్రమే.

తక్షణమే గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వాలని డిప్యూటీ సీఎంను కోరుతున్నాను.కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన 2100 కోట్లను గ్రామాలకు ఇవ్వకుండా దారి తప్పిస్తున్నది ఈ ప్రభుత్వం.కేంద్రం ఇచ్చిన నిధులను ఆపడం వల్లే ఈ సమస్యలు. అమ్మ పెట్టదు అడుక్కతినని వవ్వదన్నట్లు కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్రం ఇవ్వడం లేదు..

# నేతన్నలకు సబ్సిడీ రుణాలు

- మంత్రి సత్య కుమార్ యాదవ్

గుంటూరు, మహానాడు:
నేతన్నల ఆర్థిక అభివృద్ధికి, వారి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు విరివిగా సబ్సిడీ తో కూడిన బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు.

మంగళగిరిలోని శ్రీ మార్కండేయ పద్మశాలీయ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన పదో జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి సత్య కుమార్ యాదవ్,శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ, కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా పాల్గొన్నారు. తొలుత చిన కాకాని ఎన్నారై జంక్షన్‌లో నేతన్న విగ్రహానికి, నాంచారమ్మ చెరువు వద్దగల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ఉత్సవాన్ని శాసనమండలి సభ్యులు పంచుమర్తి అనురాధ, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలోని నేతన్నలందరికి జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ రోజు నుండి వారం రోజుల పాటు చేనేత వారోత్సవాలు నిర్వహించుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జౌళి శాఖ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ చేనేత పరిశ్రమ మీద ఆదరణ కలిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. మంగళగిరి ఆర్థిక అభివృద్ధి చేనేత రంగంతో ముడిపడి ఉందని, ఇలాంటి ముఖ్య పట్టణంలో నేతన్నల మధ్య కార్యక్రమం నిర్వహించుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ మీద



అందిస్తున్న పనిముట్లు, అనుబంధ పరికరాల మీద రాయితీలు , డిజైనింగ్, పంచింగ్ మిషన్ లపై, నూతన కార్యక్రమాల మీద నేతన్నలకు అవగాహన కల్పిస్తామన్నారు. తద్వారా ఆ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేలా చేయడమే కాకుండా కేంద్రం బ్యాంకుల ద్వారా అందించే రుణాలు అందిపుచ్చుకొని చేనేత రంగంలోని వారికి తోడ్పాటు అందించేలా చేస్తామన్నారు.

శాసన మండలి సభ్యుడు పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు హెచ్‌ఆర్డీ, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ ఆర్డీజీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. మంగళగిరి నియోజకవర్గ చేనేతల సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో 27 రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు.

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 1905లో కలకతాలోని టౌన్ హాల్‌లో మొదటిసారి స్వదేశీ ఉద్యమానికి నాంది పలికారన్నారు. అదే స్ఫూర్తితో 110 ఏండ్ల తర్వాత 7 ఆగస్టు 2015న చెన్నైలో మొదటి జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు స్వదేశీ వస్త్రాలనే వాడాలని పిలుపునిచ్చారని , అప్పటి నుండి



ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినో త్సవం'గా పాటిస్తున్నట్టు తెలిపారు.

గాంధీజీ సైతం రాట్నంపై నూలు వడికేందుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మన దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమేనన్నారు.చేనేతలకు బ్యాంకు రుణాలు ఎక్కువగా వచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, చేనేతల ఆదాయ మార్గాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లాలో 4600 మంది చేనేతలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా పింఛన్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం చేనేత కార్మికులను సన్మానించి సబ్సిడీతో కూడిన బ్యాంక్ రుణాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జవహర్, ఎల్ డి యం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కురిచేడులో మంచినీరు సరఫరాను పరిశీలించిన లక్ష్మి

కురిచేడు, మహానాడు:
కురిచేడులో మంచినీరు సరఫరాను దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బుధవారం పరిశీలించారు. ఆర్డబ్ల్యూఎస్ వాటర్ స్కీం పంపు హౌస్ ను ఫిల్టర్ బెడ్స్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎస్‌ఈ షేక్ మర్దన్ అలీ, ఏఈ బసవరాణి తదితర అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రజల మంచి నీటి అవసరాలు తీర్చేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. ఫిల్టర్ బెడ్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పైప్ లైన్లను చూసుకుంటూ అవసరమైన చోట మరమ్మతులు చేయాలన్నారు.

ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలతో పాటు ప్రకృతి దీవెనలు కూడా ఉన్నాయన్నారు. పుష్కలంగా వర్షాలు, డ్యాములు నిండా నీరు సకాలంలో సాగరకు







సాగునీరు తాగునీరు ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో వచ్చిన మన కూటమి ప్రభుత్వానికి ప్రకృతి కూడా కరుణ చూపిందన్నారు.

మంచి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి కురిచేడు - దొనకొండ రోడ్‌లోని పొగాకు నారుమళ్ళను పరిశీలించి రైతుల సాధక బాధకాలు తెలుసుకున్నారు.

08
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 08, ఆగస్టు 2024

# పిడుగురాళ్లలో హీరోయిన్ అనుపమ సందడి

పిడుగురాళ్ల, మహానాడు:

పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో హీరోయిన్ అనుపమ సందడి చేసింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల లో చెన్నై షాపింగ్ మాల్ నూతన ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హీరోయిన్ అనుపమ పరమేశ్వర్‌కు చెన్నై షాపింగ్ మాల్ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. నూతనంగా ఏర్పాటు చేసిన చెన్నై షాపింగ్ మాల్‌ను హీరోయిన్ అనుపమ పరమేశ్వర్ ప్రారంభించారు. అనుపమని చూసేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా అనుపమ మీడియాతో మాట్లాడుతూ పిడుగురాళ్లలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడ లేటెస్ట్ ఫ్యాషన్ వెరైటీస్ అందుబాటులో



ఉన్నాయని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అనుపమ కోరారు.

---

కారుకు సైడ్ ఇవ్వలేదని

# యువకుడి హత్య!

● ఈపూరుపాలెంలో కిరాతకం

చీరాల, మహానాడు:

కారుకు సైడ్ ఇవ్వలేదని 18 ఏళ్ల యువకుడిని కత్తులతో అతికిరాతకంగా పొడిచి చంపిన సంఘటన మంగళవారం రాత్రి బాపట్ల జిల్లా ఈపూరుపాలెం-ఆదినారాయణపురం మధ్య చోటుచేసుకుంది. మృతుడి స్నేహితుడు మనోజ్ తెలిపిన వివరాల మేరకు వివరాలివి. మనోజ్, సయ్యద్ ఆరిఫ్ (18) ఇద్దరూ స్నేహితులు. మనోజ్ బైక్ పై, ఆరిఫ్ సైకిల్ పై మాట్లాడుకుంటూ చీరాల నుంచి ఈపూరుపాలెం వస్తున్నారు. వెనుక నుంచి వస్తున్న ఓ పెద్ద కారు చీరాల నుంచి బాపట్ల వైపు వెళ్తుంది. అందులో ఐదుగురు యువకులున్నారు. వాళ్ల కారుకు సైడ్ ఇవ్వలేదని ఆరిఫ్ తో ఘర్షణకు దిగారు. వెంటనే కారులో

ఉన్న కత్తులు తీసుకుని ఆరిఫ్ పై విచక్షణారహితం గా పొట్ట, మెడ, గుండెలపై పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ ఆరిఫ్ ను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా అప్పటికే ఆరిఫ్ మరణించాడు. మృతుడి తండ్రి చీరాలలో వస్త్ర దుకాణ యజమానికి కారు డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. సైడ్ ఇవ్వలేదని చంపారా, లేక పక్కా ప్లాన్ తో చంపారా అనేది పోలీసులు విచారణలో తేలాల్సి ఉంది. సంఘటనా స్థలాన్ని టూటౌన్ సీఐ సోమశేఖర్ పరిశీలించి కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఉన్న నేపథ్యంలో హత్య జరగడంతో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

---

అమ్మా.. కృష్ణమ్మ

# రాష్ట్రం బాగుండాలి

● జలహారతులు ఇచ్చిన ఎమ్మెల్యేలు ప్రవీణ్, శ్రీరామ్

పులిచింతల, మహానాడు:

పులిచింతల పాజెక్ట్ వద్ద కృష్ణమ్మకు ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, శ్రీరామ్ చిన తాతయ్య బుధవారం జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడారు. కృష్ణా జల హారతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది.



పులిచింతల గేట్లు పర్యవేక్షించి అధికారుల సూచన మేరకు గేట్లు లిఫ్ట్ చేసాం. రాష్ట్రం మొత్తం బాగుండాలని కృష్ణమ్మను కోరుతున్నాం. చంద్రబాబు అధికారంలోకి రాగానే మెట్టమొదటిగా రాష్ట్రంలోని అన్నిప్రాజెక్టులపై అధికారులతో సమీక్షలు జరిపారు. పులిచింతల ప్రాజెక్టు అతిథి గృహం లో వరదనీటి పై అధికారులతో సమీక్ష నిర్వహించాం. పులిచింతల ప్రాజెక్టు కు ఎగువ నుండి భారీగా వరదనీరు వచ్చి చేరే అవకాశం ఉంది. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. గత పాలకులు ప్రాజెక్ట్ లపై నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రాజెక్టు మరమ్మతులకు నిధులు లేకుండా చేశారు. లోతట్టు ప్రాంతాల వారినీ అప్రమత్తం చేశాం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అనుసంధానంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నాం. టెండర్ ప్రక్రియ ముగిసింది, త్వరలో నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాలు చేపడతాం. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేస్తాం.

---




# చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

పల్నాడు, మహానాడు:

పల్నాడు జిల్లా సత్తెనపల్లి 17వ వార్డులో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ బుధవారం జరిగింది. గుంటూరు నగర మాజీ మేయర్, సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకుడు కన్నా నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని, చిన్నారులకు బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వారోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన నేతలు పాల్గొన్నారు.

---

# ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలి

● టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని నియోజకవర్గంలోని దర్శి, కురిచేడు, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు తహసీల్దార్లు శ్రావణకుమార్, రజని, రామాదేవి, లక్ష్మీనారాయణ, శింగారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. లక్ష్మితో పాటు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యలు నారపుశెట్టి పాపారవు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యల పట్ల మానవతతో వ్యవహరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వోలను కోరారు.

ముఖ్యంగా రెవిన్యూ అధికారులు కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల సానుకూలంగా వ్యవహరించి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం ప్రజలు మధ్య అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కల్యాణ్ నిన్న జరిగిన కలెక్టర్లు, ఎస్పీల కాన్ఫరెన్స్లో కూడా ఇదే విషయాన్ని తెలియజేశారు. చిన్న చిన్న పనులు కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజల పట్ల చులకన భావంతో కాకుండా సత్వర పరిష్కారం చేయాలని కోరారు భూ




కన్వర్షన్ పాస్ బుక్కులు కోసం, ఆన్లైన్లో భూమి ఎక్కించుకోవడం, భూ వివాదాల పరిష్కారం కోసం ఇలా రెవెన్యూ అధికారులు తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని డాక్టర్ లక్ష్మి సూచనలు చేసారు.

రాజకీయాలకతీతంగా న్యాయమైన చట్టబద్ధమైన ప్రజల హక్కులకు భంగం వాటిల్లకుండా సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని కోరారు కార్యాలయాల చుట్టూ దయచేసి ప్రజలను తిప్పుకోవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళలు, పెద్దలు వృద్ధుల పట్ల మానవత్వంతో వ్యవహరించాలని కోరారు. ప్రజల కోసం అవసరమైతే వారి పనులు కోసం నేను కూడా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి స్వయంగా ప్రజల తరఫున నిలబడతానని డాక్టర్ లక్ష్మి స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వోలం బృందం ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి అడుగుజాడల్లో ప్రజా ప్రభుత్వంలో మేము సైతం అంటూ ప్రజల పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

---

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్,మహానాడు:

భాగ్యనగరం పరిధిలో 45వ సామూహిక గణేష్ ఉత్సవాలా నిర్వహణ కోసం నేడు ఉత్సవ సమితి కార్యాలయాన్ని బాహెతి భావన్లో ప్రారంభించడం జరిగింది. ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్దన్ రెడ్డి, కార్యదర్శులు రావినూతల శశిధర్, కౌడి మహేందర్, రమేష్, ఉపాధ్యక్షులు మెట్టు వైకుంఠం, కోశాధికారు శ్రీరామ్ వ్యాస్, కమిటీ సభ్యులు ఆలే భాస్కర్, రూప్ రాజ్, సలహాదారులు కరోడిమల్, మాధవిలత తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

ఈ సంవత్సరం ఒక లక్షకు పైగా గణేష్ మండ



పాలను ప్రతిష్టించనున్నారు. ప్రతి సంవత్సరం లాగ ఈ సంవత్సరం కూడా నూతన ప్రభుత్వం ఈ ఉత్సవాలను సజావుగా నిర్వహించేలా అన్ని ప్రభుత్వ విభాగల సమన్వయంతో ఉత్సవ సమితికి సహకరించాలని కోరుతున్నాము.

దైవ భక్తి, దేశ భక్తి, స్వదేశం, స్వధర్మం, స్వసంస్కృతుని సంరక్షించే ఉత్సాహభరీతమైన వాతావరణంలో ఈ 45వ సామూహిక గణేష్ ఉత్సవాలను నిర్ణయం

ఈ సంవత్సరం సెప్టెంబర్ 7న వినాయక చవితి రోజున మండపాలను నిర్వహించి, సెప్టెంబర్ 17న సామూహిక నిమజ్జన నిర్వహించడం జరుగుతుంది.

---


# తానా కీర్తిని మరింతగా ఇనుమడింపజేయాలి

● తదుపరి అధ్యక్షుడు నరేనికి ప్రత్తిపాటి శుభాకాంక్షలు

ఉండవల్లి, మహానాడు:

తానా అధ్యక్షుడు నరేన్ కొడాలికి మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలోని పాతూరి అతిథి గృహంలో నరేన్ కొడాలి బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగానే నరేన్‌ను ప్రత్తిపాటి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ తానా అంటేనే మాతృభూమితో ప్రత్యేక బంధాన్ని పెనవేసుకుని ఉందని, ఆ బంధాన్ని మరింత బలోపేతం చేసేలా నరేన్ హయాం సాగాలని ఆకాంక్షించారు.

విద్యావేత్త, సౌమ్యుడైన నరేన్ తన కార్యదక్షతతో తానా ఖ్యాతిని మరోస్థాయికి తీసుకెళ్తారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో ఎన్ఆర్ఐలు మరీ ముఖ్యంగా అమెరికాలోని ప్రవాసాంధ్రుల పాత్ర చాలా



కీలకంగా మారిందన్నారు ప్రత్తిపాటి. విద్య, ఉపాధి, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాల్లో వారి తోడ్పాటు ఎంతో అవసరమని... ఆ దిశగా నరేన్ కొడాలి కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. అందరినీ కలుపుకొంటూ నరేన్ ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) తదుపరి అధ్యక్షుడిగా(2025-27) వర్జీనియాకు చెందిన డాక్టర్ నరేన్ కొడాలి జనవరిలో ఎన్నికయ్యారు.

---



● సీఎండీ ముషారఫ్ ఫరూఖి ఐ.ఏ.ఎస్.

విద్యుత్ స్తంభాలపై అపాయకరంగా వున్న

# కేబుల్స్ తొలగించండి

హైదరాబాద్,మహానాడు:

గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని విద్యుత్ స్తంభాలపై గుట్టలు గుట్టలుగా వేలాడుతూ పాదచారులకు, వాహనదారులకు మరియు విద్యుత్ సిబ్బందికి ప్రమాదకరంగా పరిమణించిన కేబుల్స్, ఇతర వస్తువులను తొలగించాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి కోరారు.

ఈ రోజు సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో కేబుల్ ఆపరేటర్స్ మరియు ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ సంస్థల ప్రతినిధులు, కేబుల్ అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, సంస్థ సీఎండీ మాట్లాడుతూ, కరెంటు పోల్స్ మీద కెపాసిటీ కు మించి కేబుల్స్, కేబుల్ బండిల్స్, వివిధ ఆకారాల్లో వున్న టెలికాం పరికరాలు వేలాడదీయడం వల్ల విద్యుత్ పోల్స్ పై అదనపు భారం పడి పోల్స్ వంగిపోవడం జరుగుతుంది.

ఇంతే గాక కేబుల్స్ చిందరవందరగా ఫుట్ పాత్ లపై పడి ఉండటంతో బాటసారులకు ఇబ్బందికరంగా మరియు ప్రమాదకరంగా ఉంటున్నాయి.

తాము జరిపిన ఫీడర్ సర్వేలో చాలా వరకు ఉపయోగంలో లేని కేబుల్స్ గుట్టలుగుట్టలుగా ఉన్నాయని, పోల్ మొత్తం ఈ కేబుల్స్‌తో చుట్టి ఉండటం వలన తమ విద్యుత్ సిబ్బంది పోల్స్ మీద మరమ్మతులు చేపట్టడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు.

నగరంలో ప్రధాన రహదారుల్లో ఒక వారంలోగా, ఇతర ప్రధాన రహదారుల్లో గల విద్యుత్ స్తంభాలపై రెండు వారాల్లోగా నిబంధనల ప్రకారం కేబుల్స్ అమర్చేలా చర్యలు తీసుకోవాలని ఆపరేటర్లను కోరారు. ఇంతే గాక ఉపయోగంలో లేని, గుట్టలుగా నున్న కేబుల్స్‌ను, ఇతర వస్తువులను సైతం తొలగించి ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలని సీఎండీ ప్రతినిధులకు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డైరెక్టర్లు కె రాములు, సుధా రాణి, జోనల్ చీఫ్ ఇంజినీర్లు కె సాయిబాబా, నరసింహ స్వామి, భిక్షపతి,పి.ఆనంద్, cvo నారాయణ, కేబుల్ సంఘాల నాయకులు, ఇంటర్నెట్ సంస్థల ప్రతినిధులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 08, ఆగస్టు 2024















## నష్టపరిహారం చెల్లించకుండా
# వైసీపీ ప్రభుత్వం ఇంటిని కూల్చేసింది!

- **మంత్రి నారా లోకేష్ కు 22వ రోజు "ప్రజాదర్బార్"లో ఫిర్యాదులు**

**అమరావతి, మహానాడు:**
సమస్యలు పరిష్కరించాలంటూ ఉండవల్లిలోని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు వినతులు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మంత్రి లోకేష్ ను నేరుగా కలిసి సమస్యలు విన్నవించేందుకు జోరువానను సైతం లెక్క చేయకుండా బుధవారం ఉదయం నుంచే ప్రజలు బారులు తీరారు. 22వ రోజు "ప్రజాదర్బార్" లో ప్రతిఒక్కరి కష్టాన్ని విన్న మంత్రి.. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలు విజ్ఞప్తులపై అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

- మంగళగిరి 17వ వార్డుకి చెందిన ఓసూరి వెంకయ్య మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గౌతమ బుద్ధా రోడ్డులో నివాసముండే తన ఇంటిని గత వైసీపీ ప్రభుత్వం రోడ్డు వెడల్పు పేరుతో సగభాగం కూల్చారని, ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారమ్ కూడా ఏర్పాటుచేశారన్నారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి హరిజనవాడకు చెందిన జె.ప్రియాంక మంత్రి నారా లోకేష్ ను కలిశారు. భర్త చనిపోయి ఇబ్బందులు పడుతున్నానని, తన ఇద్దరు పిల్లల భవిష్యత్ కోసం సీఆర్డీయే రైతు కూలీ పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- పుట్టకతో దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని, అంగన్ వాడీ ఉద్యోగం చేసే తన సతీమణి గతేడాది మరణించిందని ఉండవల్లికి చెందిన శిఖా శేఖర్ బాబు మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటి పర్యంతమయ్యారు. తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగం కల్పించడంతో పాటు టిడ్కో ఇంటిని మంజూరు చేసి ఆదుకోవాలని విన్నవించారు. ఆ అర్జీని పరిశీలించిన మంత్రి... అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.
- మంగళగిరికి చెందిన ఆర్.అశోక్ బాబు అనే కాంట్రాక్టర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి తన సమస్యను వివరించారు. తాడేపల్లి, తెనాలి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద పూర్తిచేసిన సివిల్ పనులకు గత వైసీపీ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోయానని తెలిపారు. అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. బిల్లులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న తాను అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్నానని, స్థలం మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం చినకాకానికి చెందిన కే.ధనరాజ్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు.
- రేషన్ కార్డులో తన ఇద్దరి పిల్లల పేర్లు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని మంగళగిరికి చెందిన కే.పూర్ణశేఖర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పట్టించుకోలేదన్నారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- ఏలూరు జిల్లా పొంగుటూరు గ్రామానికి చెందిన పసుపులేటి శ్రీను మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి కోసం సేకరించిన తమ మూడెకరాల భూమికి తక్కువ పరిహారం అందించారని, మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- ఎం.ఏ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా బోయలకింతాడ గ్రామానికి చెందిన డీవీఎల్ ఎన్ మూర్తి విజ్ఞప్తి చేశారు.
- పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన తమ మూడెకరాల అసైన్డ్ భూమిని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేశారని ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన గుంటి రాము మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. తప్పుడు పత్రాలతో తమ భూమిని ఇతరుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించారని, ప్రశ్నించిన తమపై దాడి చేసి, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. తమకు ప్రాణరక్షణ కల్పించడంతో పాటు భూమిని అన్యాక్రాంతం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.
- రాష్ట్రంలో మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీలలో ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్లు, వాచ్ మెన్ లకు హెచ్ఆర్ పాలసీ అమలుచేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సిబ్బంది మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.
- అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాకకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. గ్రామంలో 1 నుంచి 7వ తరగతి వరకు ఉన్న ఎయిడెడ్ స్కూల్ ను జడ్పీఎస్ఎస్ స్కూల్‌గా మార్చాలని, గ్రామంలో రైతులకు ఉపయోగ పడేలా వ్యవసాయానికి త్రీ ఫేజ్ కరెంట్ మంజూరు చేయాలని, గ్రామం గోదావరి వరద ముంపునకు గురికాకుండా కరకట్ట నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.
- అనారోగ్యంతో బాధపడుతున్న తమకు వైద్య సాయం అందించాలని, అర్హత ఉన్న తమకు వృద్ధాప్య, దివ్యాంగ పెన్షన్ అందించి ఆదుకోవాలని, కాలేజీల్లో సీటు కల్పించాలని, ఉపకార వేతనాలు అందించాలని పలువురు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.





















జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 08, ఆగస్టు 2024



## రికార్డు స్థాయిలో స్వచ్ఛదనం - పచ్చదనం పనులు

- 25 లక్షల మొక్కలు
- 29 వేల కిలోమీటర్ల రోడ్ల శుభ్రత
- 18 వేల కిలోమీటర్లకు పైగా డ్రైనేజీల శుద్ధి

హైదరాబాద్,మహానాడు:

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు లక్షల సంఖ్యలో మొక్కలు నాటారు. వేల కిలోమీటర్ల మేర డ్రైనేజీ కాలువలను, రహదారులను శుభ్రపరిచారు.

మంత్రుల నుంచి సామాన్య ప్రజల దాకా, కలెక్టర్ల నుంచి పంచాయతీ కార్యదర్శులు దాకా అధికారులు, ప్రజలు ఉత్సాహంగా స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొంటున్నారు. గ్రామపంచాయతీ నుండి పట్టణం దాకా అన్ని స్థాయిల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎక్కడ చూసినా పండగ వాతావరణమే కనిపిస్తోంది.

సోమవారం నాడు స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభం



అవ్వగాబుధవారం సాయంత్రం వరకు 25.55 లక్షల మొక్కలను నాటారు. 29, 102 కిలోమీటర్ల రహదారులను శుభ్రపరిచారు. 18,599 కిలోమీటర్ల డ్రైనేజీ కారులను శుద్ధి చేశారు. 50 వేల ప్రభుత్వ స్థలాలు కార్యాలయాల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టారు. నీళ్లు నిలవకుండా 11, 876 లోతట్టు ప్రాంతాలను గుర్తించి చదును చేశారు. మొదటి మూడు రోజుల్లోనే రికార్డు స్థాయిలో పనులు పూర్తవగామరో రెండు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది

## అక్టోబర్ 1న నూతన మద్యం పాలసీ

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, మహానాడు:

ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ మద్యం బ్రాండ్ల నుండి విముక్తి కలిగించేలా త్వరలోనే మెరుగైన పాలసీ తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. సచివాలయంలో మద్యం తయారీ ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని కేవలం ప్రైవేటు వ్యాపారంగా మాత్రమే భావించింది.

దేశం మొత్తం లభించే బ్రాండ్లను ఏపీలో కూడా అందుబాటులో ఉంచింది. కానీ, 2019లో ప్రభుత్వం మారిన తర్వాత నాటి పాలకులు మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని ప్రజల ప్రాణాలు హరించారు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చే పరిస్థితికి రాష్ట్రాన్ని దిగజార్చారు. సంక్షేమ పథకాలకు, మద్యం అమ్మకాలకు ముడి వేసి ప్రజల ఆదాయాన్ని హరించారు. అమ్మకాలకు, కొనుగోళ్లకు సంబంధమే లేకుండా వేల కోట్లు దోచుకున్నారు.

దేశమంతా డిజిటల్ పేమెంట్ల వైపు వెళ్తుంటే ఏపీలో మాత్రం క్యాష్ అండ్ క్యారీ విధానంలో మద్యం అమ్మకాలతో వేల కోట్ల లూటీ చేశారు. వినియోగదారుడు తనకు నచ్చిన బ్రాండ్ కాకుండా.. ధర చెప్పి కొనుగోలు చేసే దుస్థితి కల్పించారు. పైగా కల్తీ మద్యం తీసుకొచ్చి వేలాది మంది మరణాలకు, అనారోగ్యానికి కారమయ్యారు. రాష్ట్రంలో జరిగిన మద్యం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం. అక్టోబర్ 1 నాటికి నతన మద్యంపాలసీని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అందుకోసం మెరుగైన పాలసీల కోసం అధ్యయనం చేస్తున్నాం. నాణ్యమైన మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మంత్రి కొల్లురవీంద్ర పేర్కొన్నారు.


# మంత్రిమండలి సమావేశం నిర్ణయాలు

అమరావతి, మహానాడు:

రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు కేబినెట్ సమావేశ మందిరంలో బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

### సాధారణ పరిపాలన శాఖ

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సెక్యూరిటీ యాక్ట్ - 1992, సెక్షన్ 3 ప్రకారం (ఎ) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్టు) మరియు రివల్యూషనరీ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఆర్.డి.ఎఫ్) సంస్థలపై ప్రస్తుతం ఉన్న నిషేధాన్ని మరో ఏడాది పాటు పొడిగించేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. వామపక్ష భావజాలం ప్రచారం చేస్తూ, ఘర్షణ వాతావరణానికి తెరతీయడం, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకి వ్యతిరేకంగా, ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు భంగం కలిగించడం, శ్శాంతియుత వాతావరణానికి విఘాతం కల్గించడం, వ్యక్తులు, పోలీసు సిబ్బంది హత్యలకు కారణమవుతున్న నేపథ్యంలో ఏ కేటగిరిలోని సంస్థలపై 2005 ఆగస్టు 17 నుండి ఈ నిషేధం కొనసాగుతుంది. అదే విధంగా బి కేటగిరి



లోని సంస్థలను చట్టవ్యతిరేక సంఘాలుగా గుర్తిస్తూ 9.8.2012 నుండి నిషేధం కొనసాగిస్తున్నారు.

### పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ

పశు సంవర్ధక శాఖకు సంబంధించి తేదీ.18.08.2021 నాడు జారీ చేసిన జి.ఓ.ఆర్టీ నంబర్ 217 మరియు మత్స్య శాఖకు సంబంధించి తేదీ.08.09.2020 నాడు జారీ చేసిన జి.ఓ.ఆర్టీ సంఖ్య. 144ల రద్దు కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

మూడు దశాబ్దాలుగా మత్స్యకార సంపద, సంక్షేమం కోసం నామ మాత్రపు లీజుతో ప్రభుత్వ చెరువులను మత్స్యకార సహకార సంఘాలకు ఇచ్చారు. కానీ మత్స్యకారుల హక్కులకు భంగం కలిగించేలా జీవో నెంబర్‌లు 144, 217లను గత ప్రభుత్వం జారీ చేసింది. అందులో భాగంగా ఫైలట్ ప్రాజెక్ట్ కింద ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో 25,380 హెక్టార్ల నీటి విస్తీర్ణంతో ఎంపిక చేసిన 27 ప్రభుత్వ చెరువులను 6592 మత్స్యకార కుటుంబాలకు చెందిన 27 మత్స్యకార సహకార సంఘాలకు కేటాయించకుండా పబ్లిక్ ఆక్షన్ వేశారు. ఇచ్చిన జీవోలను నిలుపుదల చేయాలని కోరుతూ ఇప్పటికే అనేక మంది మత్స్యకారులు, సంఘాలు 11 కోర్టు కేసులు ( 7 రిట్ పిటిషన్లు, 4 రిట్ అప్పీల్స్) వేసి న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీంతో ఇచ్చిన జీవోలు అమలుకు సాధ్యం కాలేదు.

అదే విధంగా ఆ జీవోలకు అనుగుణంగా “ఇన్ లాండ్ ఫిషర్ మేన్ కో ఆపరేటివ్ సొసైటీ”లను ఏర్పాటుపై ఎలాంటి స్పష్టత లేదు. తద్వారా మత్స్యకార సంఘాలకు చెరువులు కేటాయించని కారణంగా జీవనోపాధికి ఆటంకం ఏర్పడింది. మధ్యేమార్గంగా అక్రమార్కులు లబ్ధి పొందుతున్నారు.

దీనికి చెక్ పెట్టేందుకు చేప పిల్లల పెంపకం నుండి మార్కెటింగ్ వరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా మత్స్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఒక సమగ్రమైన యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కేబినెట్ ముఖ్యమంత్రి సూచించారు. పర్యాటక అభివృద్ధి కోణంలో కూడా ఆలోచించాలని తద్వారా ఉపాధి, ఆర్థిక ప్రగతి కలుగుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మత్స్యకారుల ఆర్థిక పరిస్థితి, జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా తరువాతి కేబినెట్‌కు యాక్షన్ ప్లాన్ అందించాలని సూచించారు. దీంతో ఆ 27 మత్స్యకార సంఘాలకు మేలు కలించాలని, పైన పేర్కొన్న 11 కేసులను పరిష్కరించాలనే సదుద్దేశ్యంతో సంబంధిత జీవోలను రద్దు చేయాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలియజేసింది. తద్వారా రాష్ట్రంలోని లక్షలాది మత్స్యకారులకు మేలు జరుగుతుందని భావిస్తున్నాం.

### పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ

ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు మునిసిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీచేయడం, సభ్యులుగా కొనసాగడాన్ని నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం - 1955, ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టీస్ చట్టం 1965 లో చేసిన చట్ట సవరణల రద్దు కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

తగ్గుతున్న పునరుత్పత్తి రేటును పరిగణలోకి తీసుకుంటూ మారుతున్న సామాజిక, ఆర్థిక అవసరాలను, జనాభా స్థిరీకరణ, జనాభా సమతౌల్యతను దృష్టిలో ఉంచుకొని సదరు నిబంధనలు ప్రస్తుత పరిస్థితులకు వర్తించనందున ఆ చట్టసవరణల రద్దుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

జాతీయ పునరుత్పత్తి రేటు 2.1గా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో అది కేవలం 1.5గా ఉంది. ప్రస్తుత లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో పురుషుల పునరుత్పత్తి వయసు సగటున 32.5 కాగా 2047 నాటికి 40 ఏళ్లుకానుంది. అదే విధంగా మహిళల్లో ప్రస్తుత పునరుత్పత్తి వయస్సు సగటున 29 సంవత్సరాలు కాగా అది 2047 నాటికి 38 సంవత్సరాలు కానుంది. ఆర్థికభివృద్ధికి దోహదపడే పనిచేసే వ్యక్తుల సంఖ్య గణనీయంగా తగ్గనుంది.

అదే విధంగా ప్రస్తుతం ఏపీలో 60 ఏళ్లకుపై బడిన వ్యక్తుల సంఖ్య 11శాతం కాగా ఇది 2047 నాటికి 19శాతం కానుంది. ఇదే వయస్సు జాతీయ స్థాయిలో ప్రస్తుతం 10 శాతంగా ఉండగా, 2047 నాటికి 15 శాతం కానుంది. ఈ నేపథ్యంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారిని అర్బన్ లోకల్ బాడీస్‌లో అనర్హులుగా ప్రకటిస్తూ 1955, 1965, 1994లో వచ్చిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టాలకు సవరణల ద్వారా కుటుంబ నియంత్రణ ప్రోత్సహించేలా జతచేసిన నిబంధనలను రద్దు చేసే ప్రతిపాదనలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ

ఇద్దరు పిల్లలకు మించి ఉన్నవారు పంచాయతీ ఎన్నికల్లో పోటీచేయడం, సభ్యులను అనర్హులుగా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం-1994లోని సెక్షన్ 19కు చేసిన సవరణను రద్దు చేసేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 1980, 1990 దశకాల్లో జనాభా పెరుగుదల అధికంగా ఉన్న నేపథ్యంలో జనాభా నియంత్రణను అట్టడుగు స్థాయికి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ లలో పోటీ చేసే వాళ్లకు ఏపీ పంచాయతీరాజ్ చట్టం - 1994 లోని సెక్షన్ 19 ప్రకారం ఇద్దరు పిల్లలు చాలు అని చట్ట సవరణ చేయడం జరిగింది. కానీ ఈ చట్టంను 30 ఏళ్ల పాటు అమలు పరిచిన ప్రభుత్వం సంతానోత్పత్తి రేటు, పనిచేయగల సామర్థ్యం ఉన్న జనాభా గణనీయంగా తగ్గుతున్న నేపథ్యంలో పిల్లల సంఖ్య పై నిషేధం అనవసరమని భావిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదన చేసిన ఈ సవరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

### హెల్త్ అండ్ మెడికల్ & ఫ్యామిలీ వెల్ఫేర్

ఫేజ్-1 క్రింద నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 150 సీట్లతో నిర్మించిన నూతన వైద్యకళాశాలలకు సంబంధించి గతంలో మంజూరైన పోస్టులకు అదనంగా 380 పోస్టుల భర్తీ చేపట్టాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ఫేజ్-2క్రింద పాడేరు, మార్కాపూర్, పులివెందుల, ఆదోని, మదనపల్లె లలో నిర్మించిన నూతన వైద్య కళాశాలలో 2024 - 25 విద్యా సంవత్సరంకు సంబంధించి 100 సీట్లతో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ కోర్సును ప్రారంభించడానికి అనుమతి కోరుతూ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నేషనల్ మెడికల్ కమిషన్ నూతన నిబంధల అవసరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా గుజరాత్ పీపీపీ మోడల్‌ను అధ్యయనం చేయాల్సిందిగా ముఖ్యమంత్రి కేబినెట్‌కు సూచించారు.

### వాటర్ రిసోర్సెస్

జీవో నెంబర్. 40 రద్దు కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 2023 మే 11 నాడు జారీ చేసిన జీవో నెంబర్ 40 ప్రకారం నంద్యాల జిల్లా సుండిపెంట (శ్రీశైలం ప్రాజెక్టు) గ్రామ పంచాయతీకి కేటాయించిన భూమిని రద్దు చేస్తూ నీటిపారుదల శాఖకు



బదిలాయించే ప్రతిపాదనను రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు బదిలీ చేసిన 208.74 ఎకరాల భూమిలో చేపట్టిన నిర్మాణాలను భవిష్యత్ అవసరాల దృష్ట్యా యథాతథంగా ఉంచాలని చేసిన ప్రతిపాదనను మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తిరుపతి అధ్యాత్మిక క్షేత్రం తర్వాత రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం, రెవెన్యూ ఉన్న దేవాలయం శ్రీశైలం అని, ఈ శ్రీశైలం ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా అత్యధిక భక్తులు, పర్యాటకులు సుండిపెంట, శ్రీశైలం ప్రాజెక్టుకు, దేవాలయానికి వస్తున్న తరుణంలో ఆదాయం పెంచేందుకు, పర్యాటకాభివృద్ధికి ఈ స్థలాన్ని భవిష్యత్ లో బదలాయించాలని సూచించారు.

### రెవెన్యూ (ఎక్సైజ్)

2014-19, 2019-24 మధ్య ఎక్సైజ్ పాలసీల (తులనాత్మక విశ్లేషణ), “వే ఫార్వర్డ్” మదింపు కోసం మంత్రుల మండలిలో చర్చకు ప్రతిపాదన.

2014-19తో పోలిస్తే ప్రస్తుత పాలసీ ఫ్రేమ్‌వర్క్ లోపభూయిష్టంగా, పారదర్శకంగా లేకుండా ఉంది. పర్యవేక్షణలో అంతరాలు, విఫలమైన పునర్నిర్మాణం, నేరాలు మరియు ఆదాయ నష్టాల పెరుగుదలకు దారితీశాయి. రానున్న నెలన్నర రోజుల్లో ఎక్సైజ్ శాఖను మెరుగైన పర్యవేక్షణ, నియంత్రణకై ఏకీకృత పరిపాలన విధానం క్రిందకు తెచ్చేందుకు ఎక్సైజ్ శాఖను పునర్నిర్మించేందుకు మండలి ప్రతిపాదించింది. మద్యం రిటైల్ అమ్మకాలు, ప్రొక్యూర్ మెంట్, క్వాలిటీ కంట్రోల్, ధరల నిర్ధారణ విధానాలకు సంబంధించి ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు తెలంగాణ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి.

నైపుణ్యం కలిగిన ఏజెన్సీ (కన్సల్టెంట్)ని ఏర్పాటు చేసేందుకు చర్యలు. మంత్రివర్గం తుది ఆమోదానికి ముందు ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనను అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు. సెప్టెంబర్ 5, 2024 నాటికి ఆమోదం ప్రక్రియను పూర్తి చేసి, 1 అక్టోబర్, 2024 నుండి కొత్త మద్యం విధానం అమలు. కొత్తగా అమల్లోకి రానున్న నూతన మద్యం విధానంలో రాష్ట్రంలోకి అక్రమ మద్యం రవాణా, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం (ఎన్డీపీఎల్) ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటారు. అంతేకాక అల్పాదాయ వర్గాల వారికి అందుబాటు ధరలకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులో ఉంచేందుకు అవకాశం కలుగుతుంది. రానున్న 60-65 రోజుల్లో మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పారదర్శకంగా మద్యం సేకరణ విధానాన్ని ఆటోమేటెడ్ సిస్టం క్రింద అందుబాటులోకి తీసుకురానున్నాం..

అంతేకాక, ఎఫ్ఎస్ఎస్ఏఐ (ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా), బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా కాంప్రహెన్సివ్ క్వాలిటీ కంట్రోల్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నాం. అక్రమ మద్యం (ఐడీ లిక్కర్) నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నాం. ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్న డీ-అడిక్షన్ మరియు రిహబిలిటేషన్ విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా సమర్థవంతంగా ఆ కేంద్రాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుతుంది. దేశవ్యాప్తంగా అమలవుతోన్న ఉత్తమ విధానాలను తెలుసుకోవడానికి ఈ అధ్యయన బందాలు పర్యటిస్తున్నాయి.

2014-19 మధ్య మా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎక్సైజ్ విధానాన్ని చాలా పారదర్శకంగా అమలు చేయడం జరిగింది..కానీ, 2019-24లో గత ప్రభుత్వం ఎక్సైజ్ విధానాన్ని అస్తవ్యస్తం చేయడంతో చాలా దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా ఐఎంఎఫ్ఎల్ మద్యం అమ్మకాలు 232 లక్షల కేసులకు, బీరు అమ్మకాలు 436 లక్షల కేసులకు పడిపోవడంతో రాష్ట్ర ప్రభుత్వానికి 2019-24లో రూ.18,860 కోట్లు నష్టం వాటిల్లింది. ఆ సమయంలో సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలు మద్యం అమ్మకాల్లో అన్నివిధాల లబ్ధి పొందాయి. అంతేకాక, గత ప్రభుత్వం మద్యం అమ్మకాల సప్లై చైన్ ఉత్పత్తి నుంచి రిటైల్ అమ్మకాల వరకు గుత్తాధిపత్యం చెలాయించింది..వివిధ మల్టీనేషనల్ కంపెనీలు, జాతీయస్థాయి ప్రముఖ బ్రాండ్ల మద్యాన్ని మార్కెట్‌లో అందుబాటులో లేకుండా చేసింది. నాణ్యత లేని మద్యం అమ్మకాలతో లక్షలాదిమంది ప్రజల ఆరోగ్యంపై ప్రతికూలం ప్రభావం చూపించింది.

ఇప్పటికీ చాలాచోట్ల మద్యం దుకాణాల్లో డిజిటల్ లావాదేవీలు తక్కువగా జరుగుతున్నాయి. తక్కువ ధరకు లభించే మద్యం మాయమైంది. డిజిటల్ లావాదేవీలు తప్పనిసరి అని ముఖ్యమంత్రి అన్నారు.

### రెవెన్యూ (ల్యాండ్స్)

రూ.22.95 కోట్ల వ్యయంతో జారీచేసిన 21.86 లక్షల భూహక్కు సర్వే పత్రాల స్థానంలో ప్రభుత్వ ముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని కేబినెట్ నిర్ణయం. రెవెన్యూ శాఖకు సంబంధించి 22ఏ నిషేధిత జాబితాకు సంబంధించి ఫిర్యాదుల సంఖ్యలు పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే రెవెన్యూ గ్రామసభలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేబినెట్‌కు సూచించారు. రాబోయే మూడు నెలల కాలంలో, గ్రామ సభలు అయ్యేంత వరకు ఎటువంటి రిజిస్ట్రేషన్లు నిర్వహించబడవు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ రికార్డులను, పాస్‌బుక్‌లను తయారు చేయాలని నిర్ణయించారు. రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం, ల్యాండ్ గ్రాబింగ్ వంటివి జరిగాయన్న వార్తల నేపథ్యంలో ఉన్నతాధికారులు జిల్లాల్లో పర్యటించి భూరీముల బదిలీలో జరిగిన మోసాలు, దోపిడీలు, కబ్జాలు గుర్తించి వాటికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పేదవాళ్ల భూ హక్కులను కాపాడటం కోసం వచ్చిన కంప్లైంట్స్‌ని దృష్టిలో పెట్టుకుని రిజిస్ట్రేషన్ వెరిఫికేషన్ అయ్యేవరకు రిజిస్ట్రేషన్ నిలుపుచేస్తారు.

11

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 08, ఆగస్టు 2024

# నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపుతాం..

(మొదటిపేజీ తరువాయి..)

నుంచి అన్ని వేళలా చేనేతలు అండగా నిలిచారు.

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత. మా ప్రభుత్వం చేనేత కార్మికులకు పూర్తి అండగా ఉంటుంది. నాడు స్వాతంత్ర్యోద్యమంలో స్వదేశీ వస్త్రాలను ప్రోత్సహించడం ఒక ఉద్యమంలా జరిగింది. అది అంతిమంగా క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసింది. 2015లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, నాడు సీఎంగా ఉన్న నేను చేనేత అంతర్జాతీయ దినోత్సవానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలో చేనేత కార్మికులందరికీ ఒక భరోసా కల్పించడం కోసం నేను ఈ రోజు ఇక్కడికి వచ్చానను. గత ప్రభుత్వం నేతన్న నేస్తం అని చెప్పి నేత




కార్మికుడికి రూ.24 వేలు ఇచ్చేసి దాంతోనే అంతా బాగుపడిపోతారని అనుకున్నారు. మీకు రావాల్సిన అన్ని రకాల పథకాలను రద్దు చేశారు. ఆప్కో ద్వారా చేసే చేనేత వస్త్రాల కొనుగోళ్లు ఆపేశారు. నూలు, రంగులపై ఇచ్చే రాయితీలు తీసేశారు. అన్ని రకాల రుణాలు తీసేసి చేనేత కార్మికులు పొట్ట కొట్టారు. గత ప్రభుత్వం పోతూ పోతూ చేనేత రంగానికి, కార్మికులకు రూ.266 కోట్లు అప్పు పెట్టి వెళ్లిపోయింది." అని సీఎం విమర్శించారు.

## రుణ మాఫీ చేసి ఆదుకున్నాం

చరిత్ర ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా చేనేత కార్మికుల కోసం అవిశ్రాంత పోరాటం చేసింద. 2007లో చేనేతలకు రూ.372 కోట్ల రుణాలు మాఫీ చేయకుండా ఆనాటి ప్రభుత్వం మోసం చేస్తే పోరాడాం. మా తమ పోరాట ఫలితంగా 2009లో ముఖ్యమంత్రి రోశయ్య రూ.109 కోట్లు రుణాలు మాఫీ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే చేనేతలకు రూ.110 కోట్లు రుణాలు మాఫీ చేసి చేనేతలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. 2014లో చేనేతలకు రూ.250 కోట్లు బడ్జెట్ కేటాయించాం. 90,795 చేనేత కుటుంబాలకు వంద యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిసీ 50 ఏళ్లకే పింఛన్లు ఇచ్చిన ఘనత కూడా టీడీపీదే. నూలు, రంగులపైన సబ్సిడీ 20 శాతం ఉంటే దాన్ని 40 శాతానికి పెంచాం. మగ్గాలపై 50 శాతం రాయితీ ఇచ్చి రూ.80 కోట్లు ఖర్చు చేశాం. 70 వేల మంది చేనేత కార్మికులకు మోటరైజ్డ్ జకార్డ్ లిఫ్టింగ్ సదుపాయం కల్పించామన్నారు. చేనేత పరిశ్రమ పట్ల, చేనేతల పట్ల మాకున్న శ్రద్ధకు ఇది నిదర్శనం చేనేతలకు ఇచ్చిన అన్ని హామీలు నిలబెట్టుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు.

## బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం

రాష్ట్రంలో బీసీల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకొస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. బీసీల్లో చాలా ఉపకులాలున్నాయని, వారంతా చాల వెనుకబడి ఉన్నారని, ఎక్కువ మంది కుల వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నారని వారందర్నీ ఆదుకుంటామన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు.

తద్వారా బీసీ జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేస్తామని, ఇది పార్లమెంటులో చట్టమయ్యేంత వరకు బీసీల తరఫున పోరాటం చేస్తామని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు. టీడీపీ రాష్ట్ర పార్టీ అధ్యక్ష, అసెంబ్లీ స్పీకర్ ఇద్దరూ బీసీలేనని గుర్తు చేశారు.

## ఎక్కడ చూసినా విధ్వంసమే

చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు ఎన్నో చెప్పాలని అనుకున్నానని, అడిగినదానికంటే ఎక్కువ ఇవ్వడం తన స్వభావమన్నారు. కానీ గత రెండు నెలలుగా ప్రభుత్వాన్ని చూస్తుంటే బాధేస్తోందని చెప్పారు. రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం దివాలా తీయించిదన్నారు. రూ.10లక్షల కోట్లు అప్పు పెట్టిందని, దానికి వడ్డీ, అసలు చెల్లించడానికే ప్రతి యేటా రూ.80వేల కోట్లు కావాలన్నారు. ఎక్కడ చూసినా విధ్వంసం, వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు.

ప్రభుత్వంలో ఇప్పుడు చూస్తున్న ఇబ్బందులను తన అనుభవంలో ఎన్నడూ చూడలేదన్నారు. అయినా సరే ఇబ్బందులున్నాయని వెనుకడుగు వేయబోయమన్నారు. సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం తొలి రోజే 5 హామీల అమలుపై సంతకాలు చేశానని తెలిపారు. 65 లక్షల మందికి ప్రతి నెలా రూ.2,737



కోట్లు పింఛన్లు చెల్లిస్తున్నామని, రాబోయే ఐదు ఏళ్లలో పింఛన్ల కిందే ప్రభుత్వం రూ.1.65 లక్షల కోట్లు పంపిణీ చేయబోతోందన్నారు.

## త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు

'రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాల పాలకమండళ్ల కాల పరిమితి ముగిసిపోతుందని, త్వరలోనే వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. అయితే చేనేత రంగ అభివృద్ధి కోసం మేలు చేసేవారినే మీరు సభ్యులుగా ఎన్నుకోవాలని చేనేత కార్మికులకు సూచించారు. రాష్ట్రంలో 100 ఆప్కో షో రూములున్నాయని, గత ప్రభుత్వం పెట్టిన ఆప్కో బకాయిలు కూడా త్వరలో చెల్లిస్తామన్నారు. చేనేతల ప్రతి ఇంటికి సౌర విద్యుత్తు సదుపాయం కల్పిస్తామన్నారు.

చేనేత కార్మికులకు పైసా ఖర్చు కాకుండా పీఎం సూర్య ఘర్ పథకం కింద ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. అవసరాలకు పోను మిగిలిన విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. అన్ని వేళలా తనకు పార్టీకి అండగా ఉన్న చేనేత కార్మికులు తన ఆత్మబంధువులన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారంగా ఉందని, దాన్ని తొలగించాలని చేనేత కార్మికులు కోరుతున్నారని, కేంద్రం, జీఎస్టీ కౌన్సిల్‌లో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించి జీఎస్టీ తొలగించేలా చేస్తామన్నారు. ఒకవేళ కేంద్రం జీఎస్టీ తొలగించడానికి ముందుకు రాకపోతే చేనేతలు చెల్లించే జీఎస్టీ మొత్తాన్ని వాళ్లకు రాష్ట్ర ప్రభుత్వమే



రియింబర్స్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా చేయిస్తామని దానికి రూ.10 కోట్లు అవసరమవుతుందని అధికారులు అంటున్నారని, ఈ కార్యక్రమం కూడా చేపడతామన్నారు. రాష్ట్రంలో 64 చేనేత క్లస్టర్ల అభివృద్ధికి సమగ్ర విధానం తీసుకొస్తామన్నారు. 92,724 మంది చేనేతలకు 50 ఏళ్లకే పింఛను అందిస్తున్నాన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఆలోచన తీరు మారుతోందని, ఒకప్పుడు అందరూ ఇండస్ట్రియల్ కాటన్ దుస్తులు ధరించేవారని, ఇప్పుడు ఖద్దరు, చేనేత దుస్తులు ధరించాలని ముందుకొస్తున్నారని దీన్ని మనం ఒక అవకాశంగా తీసుకుని సరైన డిజైన్లు రూపొందించి మన ప్రతిభ నిరూపించుకుని అధిక ఆదాయం పొందే స్థితికి చేరుకోవాలన్నారు. ఈ చేనేత పరిశ్రమకు చేయూతనిచ్చే బాధ్యత ప్రభుత్వానిదన్నారు.

## భార్య భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేసిన సీఎం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కాలేజీలో ఏర్పాటు చేసిన చేనేత ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. అక్కడ చేనేత కార్మికులతో మాట్లాడివారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగా సీఎం భార్య నారా భువనేశ్వరికి ఉప్పాడ, వెంకటగిరి చీరలు కొనుగోలు చేశారు. తన సతీమణి కోసం ఎన్నడూ చీరలు కొనలేదని, ఎందుకో ఇక్కడికి రాగానే భువనేశ్వరి గుర్తుకు వచ్చారని, అందుకోసం ఆమెకు రెండు చీరలు కొన్నానని సరదాగా అన్నారు. తాను ఎమ్మెల్యే అయి నప్పుడు పొందూరు ఖద్దరు బాగా ఇష్టపడేవాడినని గుర్తు చేశారు.

# పదవుల పండగ ఎప్పుడు?

(మొదటిపేజీ తరువాయి..)

మాజీ అధికారులు, జర్నలిస్టులు, మీడియా అధిపతులు కూడా పదవులు ఆశిస్తున్న పరిస్థితి. ఊహించని స్థాయిలో విజయం దక్కడంతో.. నేతల ఆశలు-అంచనాలు కూడా అదే స్థాయిలో ఉండటమే, టీడీపీ నాయకత్వంపై ఒత్తిడి పెరిగేందుకు కారణమవుతోంది.

పైగా కూటమి భాగస్వాములను కూడా తృప్తిపరచడం-అదే సమయంలో పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అన్ని కష్టాలు భరిస్తూ జెండా ఎత్తిన సొంత పార్టీ నేతలను, ఏకకాలంలో తృప్తిపరచడం సవాలుగా పరిణమించింది. ఇది పార్టీకి తొలి అనుభవం. గతంలో బీజేపీతో కలసి ప్రభుత్వం ఏర్పాటుచేసినా, ఈ ఒత్తిళ్లు కనిపించలేదు.

ఈ నేపథ్యంలో పదవుల పంపిణీ కత్తిమీదసాములా పరిణమించింది. పార్టీకి రెండుకళ్లయిన చంద్రబాబునాయుడు-లోకేష్ అపాయింట్‌మెంట్లు కూడా కష్టమవుతున్న పరిస్థితి. మధ్యలో మారిన పార్టీ వ్యవస్థలు. మొత్తంగా పార్టీలో, మునుపటి వాతావరణం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న వైనం. ఈ నేపథ్యంలో జరుగుతున్న పొలిట్‌బ్యూరో భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సీఎంగా అవతరించిన, జూన్ 12 నుంచి.. పార్టీలో పదవుల పండగపై ఎదురుచూపులు మొదలయ్యాయి. ప్రధానంగా పొత్తులో సీట్లు దక్కని 31 నియోజకవర్గ నేతల్లో అయితే, ఇది మరీ ఎక్కువగా కనిపిస్తోంది. వీరు కాకుండా ఎన్నికల్లో ప్రత్యక్షంగా-పరోక్షంగా పనిచేసిన సీనియర్లు, మాజీ అధికారులు, జర్నలిస్టులు, వివిధ మీడియా సంస్థల అధిపతులు తమ స్థాయి పదవులు కోరుకుంటున్నారు. ఇక ఎన్నికల్లో విజయం కోసం వివిధ కుల-మత-ప్రజా-విద్యార్థిసంఘనేతలతో పనిచేయించుకున్నందున, వారు కూడా పదవులు ఆశిస్తున్న పరిస్థితి.

ఇప్పటివరకూ పార్టీకి సంబంధం లేకుండా, లక్ష్మీపార్ధసారధి ఒక్కరిని మాత్రమే నియమించారు. మిగిలిన అన్ని పదవులూ పెండి ంగ్‌లోనే ఉన్నాయి. టీటీడీ చైర్మన్-పాలకవర్గం కూడా భర్తీకాలేదు. టీటీడీ చైర్మన్ పదవి టీవీ5 అధినేత బీఆర్ నాయుడుకు దక్కుతుందన్న ప్రచారం, చాలాకాలం నుంచి వినిపిస్తోంది. ఇక మంత్రి పదవి ఆశించిన, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు పేరు కూడా గత కొద్దిరోజుల నుంచి తెరపైకొచ్చింది. బీసీ కోటాలో మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్ పేరు కూడా వినిపిస్తోంది.

అయితే టీటీడీ అడిషనల్ ఈఓగా వెంకయ్యచౌదరిని నియమించినందున, మళ్లీ కమ్మ వర్గానికి చెందిన టీవీ5 నాయుడుకి చైర్మన్ పదవి ఇచ్చే సాహసం చేస్తారా అన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈఓగా బీసీని నియమించినందున, మళ్లీ మరొక బీసీకి ఇస్తారా? అన్నది మరో చర్చ. 7 గురు ఎమ్మెల్యేలున్న క్షత్రియ వర్గానికి ఆ పదవి ఇచ్చి సంతృప్తి పరుస్తారా? లేదా కొత్తగా మరొకరిని తెరపైకి తీసుకువస్తారా? అన్నది ఇంకో చర్చ.

ఏపీ నుంచే కాకుండా తెలంగాణ నుంచి బక్కని నర్సింహులు, కాట్రగడ్డ ప్రసూన, అరవిందకుమార్‌గౌడ్ పేర్లు బోర్డు సభ్యుల పేర్లకు వినిపిస్తున్నాయి. ఏదేమైనా టీటీడీ పదవులను త్వరగా భర్తీచేయాలన్నది పార్టీ నేతల సూచన.

ఇక అధికారంలోకి వచ్చి రెండునెలలవుతున్నా ఇప్పటిదాకా డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, విప్‌ల నియామకాలు చేయలేదు. అయితే బోయ వర్గానికి చెందిన సీనియర్ నేతల, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుకు డిప్యూటీ చైర్మన్, కూన రవికుమార్‌కు చీఫ్ విప్ దక్కుతుందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో ఉంది. ఈసారి 14 మంది విప్‌లను నియమిస్తారంటున్నారు. కాగా కీలకమైన సీఎం సీపీఆర్ఓను కూడా ఇప్పటిదాకా నియమించని వైచిత్రి. రమేష్ పేరు పరిశీలనలో ఉందంటున్నారు. దానిని కూడా త్వరగా ఖరారు చేయాల్సి ఉంది.

అదేవిధంగా ఢిల్లీలో ఏపీ అధికార ప్రతినిధిని ఇంకా భర్తీ చేయలేదు. ఆ క్రమంలో మాజీ ఎంపి, ప్రముఖ న్యాయవాది కనకమేడల రవీందర్ పేరు చాలాకాలం నుంచి వినిపిస్తుండగా, కొత్తగా మాజీ ఎంపి గల్లా జయదేవ్ పేరు తెరపైకివచ్చిందంటున్నారు. ఇక ప్లానింగ్‌బోర్డు ఉపాధ్యక్ష పదవి కూడా పెండింగ్‌లోనే ఉంది. ఇది సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరికి దక్కవచ్చంటున్నారు. ఇవి కాక క్యాబినెట్‌లో ఒక మంత్రి పదవి భర్తీ చేయలేదు. దానిని ఇప్పట్లో భర్తీ చేసే అవకాశాలు లేవంటున్నారు.

ఇక వీరు కాకుండా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వెన్నంటి ఉండే ఆయన రాజకీయ కార్యదర్శి టీడీ జనార్దన్, గత ఎన్నికల్లో సమన్వయకర్తలుగా పనిచేసిన బీద రవిచంద్ర, మంతెన సత్యనారాయణరాజు, హన్మంతరావుతోపాటు.. బుద్దా వెంకన్న, వర్ల రామయ్య, పట్టాభి, మాల్యాద్రి, కోనేరు సురేష్, విజయకుమార్, గోనెగుంట్ల కోటేశ్వరరావు వంటి నేతలకూ వారి స్థాయిలో పదవులు ఇవ్వాల్సి ఉంది. వీరిలో టీడీ జనార్దన్ గత ఎన్నికల్లో వివిధ వర్గ-కుల-మత సంఘాలతోపాటు.. సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తులు, వామపక్ష నేతలను సమన్వయ పరిచారు. ఎన్టీఆర్ అభిమానులను ఏకం చేసే లక్ష్యంలో ఆయన నిర్వహించిన సమావేశాలు విజయవంతమయిన విషయం తెలిసిందే.

కాగా జగన్ రాక్షసత్వానికి బలయిన మాజీ ఐపిఎస్ ఏబీవెంకటేశ్వరావుకు ఏ పదవి లభిస్తుందన్న అంశంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. టీడీపీ సర్కారుతో అంటకాగిన ఏబీ, వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలోకి చేర్పించారన్న కసితో రగలిపోయిన జగన్.. ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేశారు. నిజానికి జగన్‌పై న్యాయపోరాటం చేసి విజయం సాధించిన ఏబీకి, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్దపీట వేస్తారన్న అంచ నాలు వ్యక్తమయ్యాయి.

రిటైరైన తర్వాత ఆయనకు ఉన్నత పదవి ఇచ్చి, పోలీసు శాఖకు సంబంధించిన వ్యవహారాలు అప్పగిస్తారన్న చర్చ జరిగింది. అయితే విచిత్రంగా లక్ష్మీపార్ధసారథికి పదవి ఇవ్వడంపై ఆశ్చర్యం వ్యక్తమయింది. ఇప్పుడు పార్టీ శ్రేణులు జగన్‌పై పోరాడిన ఏబీ-రఘురామరాజుకి, ఏ పదవి ఇస్తారన్న అంశంపై ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

కాగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు మళ్లీ పార్టీని పక్కనబెట్టి,ప్రభుత్వానికే ఎక్కువ సమయం ఇస్తున్నారన్న వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో ఈ విధానం వల్లే ఓడిపోయామని, ఇకపై అధికారులకు ప్రాధాన్యం ఇవ్వకుండా, పార్టీ నేతలకే ఎక్కువ సమయం కేటాయిస్తానని బాబు గత ఐదేళ్లలో చాలాసార్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

పార్టీని బలోపేతం చేసుకుని, క్యాడర్‌ను కాపాడుకుంటేనే పార్టీ పదికాలాలు అధికారంలో ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. పైగా లోకేష్ భవిష్యత్తుకు బాటలు వేసి, ఆయనను సీఎంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉన్నందున, పార్టీపై ఎక్కువ దృష్టి సారించాలని సూచిస్తున్నారు.

జగన్‌కు భిన్నంగా చంద్రబాబు-లోకేష్‌తోపాటు పార్టీ ఆఫీసులో మంత్రులు-పార్టీ నేతలు రోజూ వందలాదిమందిని కలుస్తుండటం మంచిదేనని, అయితే పార్టీ నేతలకు మాత్రం తగినంత సమయం కేటాయించడం లేదన్న వ్యాఖ్యలు, సీనియర్ల నుంచి వినిపిస్తున్నాయి. గతంలో నేతల స్థాయి-విలువ-వారి ప్రాధాన్యం తెలిసిన వారు బాబు దగ్గర ఉండటంతో, తమకు ఎలాంటి సమస్యలు రాలేదంటున్నారు.

ప్రస్తుతం వారిద్దరి అపాయింట్‌మెంట్ సిస్టమ్ మారిపోవడంతో.. అప్పటి పార్టీకి-ఇప్పటికీ చాలా తేడా కనిపిస్తోంద ని సీనియర్లు చెబుతున్నారు. వారితో వన్‌టు వన్‌కు అవకాశం ఉండటం లేదంటున్నారు. ఈ క్రమంలో అపాయింట్‌మెంట్ విధానాన్ని సమీక్షించుకోవలసిన అవసరం ఉందంటున్నారు.

ఈ నేపథ్యంలో జరగనున్న పొలిట్‌బ్యూరో భేటీకి సహజంగానే ప్రాధాన్యం ఏర్పడింది. ఈ భేటీలో విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. పీలా గోవింద్, బైరా దిలీప్ పేర్లు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి వినిపిస్తున్నాయి. దిలీప్‌కు బీజేపీ ఎంపి సీఎం రమేష్ మద్దతునిస్తున్నట్లు తెలుస్తోంది.

# ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

తెస్తామని తెలిపారు.

ఎన్నికల ముందు ఏఐసిసి ఆదేశం మేరకు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర చేశాను.. సీఎల్పీ నేతగా నేను ఓవైపు.. నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరోవైపు ఆదిలాబాద్ నుంచే యాత్రలు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మండుటెండల్లో ప్రారంభించిన నా పాదయాత్ర రెండు రోజులు లేదంటే రెండు గ్రామాలకే పరిమితం అవుతుంది ఆ తర్వాత ఆగిపోతుందని అంతా అనుకున్నారు. కానీ ప్రజల సమస్యలు వింటూ 1365 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేశాను.

ఆ పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నాం... ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారం కోసం కంకణ బద్ధులమై ఇందిరమ్మ రాజ్యం తీసుకొచ్చామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి అంది వచ్చిన అవకాశాన్ని అనుభవించకుండా అధికారం ఒక బాధ్యత అని నడుచుకుంటున్నాం, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఏ ఒక్క హామీని మర్చిపోకుండా అమలు చేస్తున్నాం అన్నారు.

ప్రమాణ స్వీకారం చేసిన రోజే మహిళలు మహారాణులుగా చూసుకునేందుకు వారికి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభించాం.. పెరిగిన వైద్య ఖర్చులను దృష్టిలో పెట్టుకొని రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచాం. ఆ తర్వాత కొద్ది రోజులకే 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గురువ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు వంటి హామీలు అమలు చేస్తున్నాం.

మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. ఐదు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తాం, ఎస్సీ ఎస్టీలకు అదనంగా లక్ష రూపాయలు జత చేసి ఇస్తున్నాం. ఇది ప్రజల ప్రభుత్వం వచ్చే ప్రతి రూపాయి కూడా దుబారా కాకుండా అర్థవంతంగా ప్రజలకే ఉపయోగపడేలా జాగ్రత్తలు తీసుకుంటాం.

నాడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసాం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి పేపర్ లీక్ లేకుండా గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసాం.

అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం.. మరో 30 వేల ఉద్యోగాల నియామక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది త్వరలో వారికి నియామక పత్రాలు అందజేస్తాం.

గ్రూప్ వన్, టు, త్రీ, ఎలక్ట్రిసిటీ, సింగరేణిలో ఏడాది మొత్తం ఏ తేదీన ఏ పరీక్ష జరుగుతుందో ఇటీవల జాబ్ క్యాలెండర్ అసెంబ్లీలో విడుదల చేశాం. ఇది ఈ రాష్ట్ర యువత కోసం మా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం అన్నారు.



తుమ్మడి హెట్టి ఆగిపోయింది, ఫలితంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందడం లేదు. మరో నాలుగు ఐదు నెలల్లోనే నాటి సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభించి ఆదిలాబాద్ జిల్లాకు నీళ్లు ఇస్తామన్నారు.

గత పది ఏళ్ళు పాలించిన వారు ఐటీడీఏ లను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

గతంలో గిరిజనులకు భూమి, కరెంటు ఐటీడీఏ ల ద్వారా సమకూరేదని గత పదిహేళ్లుగా ఐటీడీఏల ద్వారా ఏమీ అందడం లేదని పాదయాత్రలో మోసం జాతి గిరిజనులు వివరించిన విషయాన్ని తెలిపారు.

గిరిజన యువతకు చదువు చెప్పించడం, నైపుణ్యం కల్పించడం, డ్వాక్రాం సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు ఐటీడీఏలకు తాజా బడ్జెట్లో 17వేల కోట్లు కేటాయించాం, వాటిని పరిపుష్టం చేయనున్నట్టు తెలిపారు.

డ్వాక్రా సంఘాల ద్వారా వారి స్థితిగతులను మార్చే పనులు చేపడతామన్నారు.

ఎస్సీ కార్పొరేషన్‌లో గతంలో కొనసాగిన పథకాలను పునరుద్ధరిస్తాం, అందుకు తాజా బడ్జెట్లో 35 వేల కోట్లకు పైబడి నిధులు కేటాయించినట్లు తెలిపారు. పాదయాత్ర సందర్భంగా బస చేసిన ప్రతి ప్రాంతాన్ని సందర్శిస్తానని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలిపారు.

నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన చదువు అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని, పోటీ పరీక్షలకు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు పోకుండా నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ కోచింగ్ సెంటర్లను త్వరలో ప్రారంభించబోతున్నట్టు వెల్లడించారు. నిష్ణాతులైన వారిచే ఆన్లైన్లో శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

ప్రజాయుద్ధనక గద్దర్ అన్న ఆరోగ్యం బాగా లేనప్పటికీ మండుటెండలను సైతం లెక్కచేయకుండా నాతోపాటు ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకునే నన్ను ఆశీర్వదించారు. ఇప్పుడు ఆయన మన మధ్య లేనప్పటికీ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను గద్దర్ అన్న ఆలోచన విధానాన్నే మా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నది అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ప్రభుత్వం మాది అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్లో 400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.


సంపద సృష్టిస్తాం, పేద ప్రజలకు పంచుతామని డిప్యూటీ సీఎం తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 08, ఆగస్టు 2024



## వయనాడ్ బాధితులకు రెబెల్ స్టార్ ప్రభాస్ 2 కోట్ల విరాళం

సమాజంలో ఏ విపత్తు జరిగినా తక్షణమే స్పందిస్తుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. పెద్ద మనసుతో భారీగా విరాళం ఇస్తుంటారు. కేరళలోని వయనాడ్ లో జరిగిన ప్రకృతి విపత్తు బాధితులకు ఆపన్నహస్తం అందించారు ప్రభాస్. వయనాడ్ బాధితుల సహాయార్థం 2 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. కేరళ సీఎం రిలీఫ్ ఫండ్ కు ఈ విరాళం అందిస్తున్నారు ప్రభాస్. వయనాడ్ ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రభాస్ తెలియజేశారు.

ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి మనమంతా అండగా ఉండాలని ప్రభాస్ కోరారు.



## 'స్వీటీ నాటీ క్రేజీ' లాంచనంగా ప్రారంభం

త్రిగుణ్, శ్రీజిత ఘోష్ కాంబోలో అరుణ్ విజువల్స్ బ్యానర్ మీద ఆర్. అరుణ్ నిర్మించిన చిత్రం 'స్వీటీ నాటీ క్రేజీ'. ఈ మూవీకి రాజశేఖర్.జి దర్శకత్వం వహించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు అతిథుల సమక్షంలో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. త్రిగుణ్, శ్రీజిత ఘోష్, ఇనయ, రాధ, అలీ, రఘుబాబు, రవి మరియు ప్రముఖ పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని నేడు ప్రారంభించారు. ముహూర్తపు సన్నివేశానికి అలీ క్లాప్ కొట్టగా.. దామోదర ప్రసాద్ స్క్రిప్ట్ అందజేయగా.. బెక్కం వేణు గోపాల్ గారు దర్శకత్వం వహించారు. అనంతరం మీడియాతో.. హీరో త్రిగుణ్ మాట్లాడుతూ.. 'అరుణ్ గారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

అరుణ్ విజువల్స్ మీద రాజశేఖర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీజిత, ఇనియలు ఇందులో మంచి పాత్రలుంటాయి. టైటిల్‌కు తగ్గట్టుగా.. స్వీటీ, నాటీ, క్రేజీలా ఉంటాయి. నాకు ఇంత వరకు కామెడీ చిత్రాలు బాగా వర్కౌట్ అయ్యాయి. 'కథ'తో మొదలైన నా ప్రయాణానికి మీడియా వారు సపోర్ట్ అందించారు' అని అన్నారు.

## 'కమిటీ కుర్రోళ్లు' థియేటర్లో చూడాల్సిన చిత్రం..

### - దర్శకుడు యదు వంశీ

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. అంతా కొత్త వారితో చేసిన ఈ చిత్రం ఇప్పటికే అందరిలోనూ అంచనాలు పెంచేసింది. ఈ మూవీ ఆగస్ట్ 9న రాబోతోంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో బుధవారం నాడు దర్శకుడు యదు వంశీ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

నేను ఓ ఇండీ ఫిల్మ్ తీశాను. ఆ చిత్రానికి మంచి పేరు వచ్చింది. నేను ఇంత వరకు ఎవరి దగ్గరా పని చేయలేదు. సినిమాలకు సంబంధించిన అనుభవం లేదు. కానీ ఈ కథను రాసుకుని చాలా ప్రొడక్షన్ కంపెనీలు తిరిగాను. చివరకు నిహారిక గారి వద్దకు ఈ కథ వెళ్లింది.

మా ఊళ్లో జరిగే జాతరను బేస్ చేసుకుని ఈ కథను రాసుకున్నాను. ఇందులో ప్రతీ ఒక్కరి కథ ఉంటుంది. ప్రతీ కుర్రాడి కథ ఇందులో కనిపిస్తుంది. ఇందులో నా పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్ కూడా ఉంటుంది.

స్క్రీన్ మీద సినిమా ఎలా కనిపించాలనేది నిహారికకి తెలుసు. దానికి ఏం కావాలో అన్నీ సమకూర్చారు. చెప్పింది చెప్పినట్టుగా తీసే ఫ్రీడం ఇచ్చారు. నిహారిక గారు మొదటి రోజు నుంచి ఈ రోజు వరకు ఒకేలా ఉన్నారు.

నాకు ఈ కథ మీద చాలా నమ్మకం ఉంది. రెగ్యులర్ పంథాలో వెళ్లకూడదనే ఉద్దేశంలో ఇలాంటి కథను ఎంచుకున్నాను. 2019లో కొంత రీసెర్చ్ చేశాను. జయప్రకాష్ నారాయణ గారు, పవన్ కళ్యాణ్ గారు కొన్ని మాటలు మాట్లాడారు. వాళ్లు మాట్లాడిన కొన్ని మాటల



స్ఫూర్తితోనే కొన్ని సీన్లను రాసుకున్నాను. ఫ్రెండ్ షిప్, పొలిటికల్ అంశాలను ఇందులో జొప్పించాను.

నెక్ట్స్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో కథను రాసుకుంటున్నాను. అందరూ భయపడేలా ఈ కథ ఉంటుంది. ఈ మూవీ పెద్ద హిట్ అయితే.. నేను అనుకున్న హీరోతోనే ఆ సినిమా చేస్తాను.

## గద్దర్ ఆఖరి చిత్రం 'ఉక్కు సత్యాగ్రహం' 30న విడుదల

విశాఖ ఉక్కు తెలుగు వారి హక్కు నినాదంతో దర్శక, నిర్మాత హీరో జనం స్టార్ సత్యారెడ్డి నిర్మాణం లో ప్రజా యుద్ధనౌక, విప్లవ



కవి గద్దర్ నటించిన ఆఖరి చిత్రం,"ఉక్కు సత్యాగ్రహం " ఈ చిత్రాన్ని ఈ నెల 30 న విడుదల చేస్తున్నారు. జాతీయ ఉత్తమ ప్రముఖ దర్శకులు నిర్మాత బి.నర్సింగరావు. తెలంగాణా రాష్ట్ర గీతం రూపశిల్పి అందేశ్రీ, గద్దర్ తనయుడు సూర్యం, జానపద కవి గోరేటి వెంకన్న, ప్రొఫెసర్ కోదండరాం, నందిని సిద్ధారెడ్డి, అల్లం నారాయణ ప్రముఖులు సంయుక్తంగా పోస్టర్ విడుదల చేసి రిలీజ్ డేట్ నిర్ణయించి ప్రకటించారు. గద్దరన్న మూడు పాటలు పాడి రెండు పాటల్లో మరియు కొన్ని సందేశాత్మక సీన్స్ లో నటించారు. గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ అద్భుతమైన సాహిత్యం అందించారు.

ఈసందర్భంగా చిత్ర దర్శక, నిర్మాత, కథానాయకుడు సత్యారెడ్డి మాట్లాడుతు : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కి వ్యతిరేకంగా, భూనిర్వశితులకి న్యాయం కోసం ఉక్కు సత్యాగ్రహం సినిమాని ఒక గ్రంథంలా, కళా ఖండంలా మూడు సంవత్సరాలు పాటు ఎంతో కష్టపడి నిర్మించామని నిజమైన స్టీల్ ప్లాంట్ యూనియన్ లీడర్స్, ఎంప్లాయిస్, భూనిర్వాసితులు, ఎంతోమంది మేధావులు,కవులు కళాకారుల, రచయితలు కూడా ఈ చిత్రంలో నటించారని తెలిపారు.

ఢిల్లీ ఇండియా గేట్, జంతర్ మంతర్, ఆంధ్రప్రదేశ్ భవన్, సింగరేణి కోల్ మైన్స్, విశాఖపట్నం ప్రాంతాల్లోని వివిధ లొకేషన్ లలో షూటింగ్ చేశామని చెప్పారు.



## డబ్బింగ్ పనులు షురూ చేసిన "గేమ్‌ఛేంజర్" టీమ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెల కొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్, వస్తోన్న అప్డేట్లతో గేమ్ ఛేంజర్‌పై మరింత హైప్ ఏర్పడింది. క్రిస్మస్ సందర్భంగా భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ కి గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం అని చెప్పడమే కాదు, ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్‌లో పండగ వాతావరణాన్ని తీసుకొస్తున్నారు నిర్మాతలు. తాజాగా గేమ్ ఛేంజర్ డబ్బింగ్ పనులు షురూ అయ్యాయి. పూజా కార్య క్రమాలతో డబ్బింగ్ కార్యక్రమాలను మొదలు పెట్టారు. ఆల్ సెట్ ఫర్ ద మెగా ఫైర్ వర్క్స్ - క్రిస్మస్ 2024 అంటూ డబ్బింగ్ ప్రారంభించిన విషయాన్ని పంచుకున్నారు మేకర్స్.



## ఆగస్టు 9న మాస్టర్ పీస్ సూపర్ డీలక్స్

దైవసెల్వితీర్థం ఫిలిమ్స్ బ్యానర్ పై దైవసిగమణి, తీర్థమలై, పూల మధు నిర్మాతలుగా త్యాగరాజ కుమార రాజా దర్శకత్వంలో మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, పుష్ప ఫేమ్ ఫహద్ ఫాసిల్, సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించగా మాస్టర్ పీస్ మూవీగా నిలిచిన సూపర్ డీలక్స్ ఆగస్టు 9న తెలుగు లో గ్రాండ్ రిలీజ్ అవుతోంది. తమిళం లో పెద్ద విజయం అందుకున్న సినిమా సూపర్ డీలక్స్. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. అదేవిధంగా ఆ క్యారెక్టర్ గాను ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ప్రత్యేక ఆకర్షణ.

యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించగా పి. ఎస్. వినోద్, నీరవ్ షా డిఓపి గా పని చేశారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమాని ఈనెల 9న గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144